తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 337 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం మార్చి 15, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## తెలంగాణలో రేషన్ కార్డులకు
# కొత్త రంగులట..?

**హైదరాబాద్, 14(తెలుగు - వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఉగాది నుం డి రేషన్ కార్డులకు కొత్త రంగులు రూపు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో ఈ మార్పులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పౌర సరఫరాల శాఖ ఇప్ప టికే పలు డిజైన్లను సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. దారిద్య రేఖకు పై న (ఏపిఎల్) కుటుంబాలకు గులాబీ బదులుగా ఆకు పచ్చకార్డులు ( అవసరమైతే మూడు) మంజూ రు చేయనున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీఎల్ కుటుంబాలకు గులాబీ రంగు రే షన్ కార్డులు ఉన్నప్పటికీ త్వరలో వీటిని హరిత (గ్రీన్) రంగులోకి మార్చే అవకాశం ఉంది.దారిద్య రేఖ కు దిగువున (బీపీఎల్ ) కుటుంబాలకు మూడు రంగుల (త్రివర్ణ) కా ర్డులను ఇచ్చే యోచనలో ప్రభు త్వం ఉందని విశ్వ సనీయ వర్గాల కథనం. ఇది నూతన విధానంలో భాగంగా ఉండే అవకాశం ఉందని ఒక విదమైన సంకేతాలు వెలువ డుతున్నాయి. అసెంబ్లీలో చర్చ త్వరలో అధికారిక ప్రకటన రేషన్ కార్డుల్లో మార్పులపై అసెంబ్లీ స మావేశాల్లో సభ్యులు చర్చించారు. త్వరలో ప్రభు త్వం దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. పౌరసరఫరాల శాఖ స మగ్ర ప్రణాళిక ఈ కొత్త మార్పుల కో సం పౌరసరఫరాల శాఖ ఇప్పటికే పలు డిజైన్లను రూపొందించింది. వీటిని పరీక్షించిన అనం తరం అమ లుకు ప్రభుత్వం ఆమోదం తెలుపనుంది. **రెండు రకాలుగా ఉంటాయి: మంత్రి ఉత్తమ్ రెడ్డి...** రేషన్ కార్డులు ఇక రెండు రకాలుగా

వివరాలు 2లో

## బిజెపి బలపడడంతో
# డిఎంకు కుట్రలు

- డీలిమిటేషన్ ఆందోళన అందులో భాగమే
- మండిపడ్డ బిజెపి ఎంపి లక్ష్మణ్

**న్యూఢిల్లీ,14(తెలుగు - వెలుగు):** దక్షిణాది పేరుతో కొందరు ర ఆజకీయం చేస్తున్నారని బిజెపి ఎంపి లక్ష్మణ్ మండిపడ్డారు. డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలకు తెరతీసారని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలకు తెర లేపిందని లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ దక్షిణాదిలో బీజేపీ శరవేగంగా బలపడుతోందని.. అందుకే డీలిమి టేషన్ పేరు తో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. నియోజకవర్గాల పునర్వి భజనతో ఎలా ంటి నష్టం ఉండదని, ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయినా 2026 తరువాతే డీలిమిటేషన్ పక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలోని కాంగ్రెస్



సర్కార్ ఆపసోపాలు పడుతోం దని.. సంవత్సరం కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కామెంట్ చేశారు. రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. డీలి మిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందు కని, ఆరు గ్యారంటీలపై ముందుగా మీటింగ్ పెట్టాల్సిందేని ఎంపి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా
# రూపాయి తేలేదు

### - రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్:14(తెలుగు - వెలుగు):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభి వృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేక పోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థా యికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి

వివరాలు 2లో



## దేశవ్యాప్తంగా
# హోలీ వేడుకలు

### - సంభాల్‌లో 46 ఏళ్ల తరవాడ సంబరాలు

**లక్నో, మార్చి14(తెలుగు - వెలుగు):** దేశమంతటా అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరిగాయి. జనమంతా రంగుళకేళిలో తేలియాడారు. ముఖ్యంగా చిన్నారులు వాటర్ గన్‌లను తీసుకుని రంగులు జల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కాగా..

వివరాలు 2లో

## గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల





## చట్టసభలంటే విలువ లేని
# బిఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**హైదరాబాద్: మార్చి14(తెలుగు - వెలుగు):** చట్టసభల్లో ప్రజాస్వా మ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు

వివరాలు 2లో

# 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య



**హైదరాబాద్: మార్చి14(తెలుగు - వెలుగు):** గచ్చిబౌలి లోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శు క్రవారం కాచిగూడలోని అభినం దన హెూటల్లో సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి

వివరాలు 2లో

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్: మార్చి14(తెలుగు - వెలుగు):** తెలంగా ణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచి ర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని

వివరాలు 2లో

## తెలంగాణ ప్రజాప్రతినిధులను
# అవమానిస్తున్న టిటిడి

- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

**తిరుమల,మార్చి14(తెలుగు - వెలుగు):** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల



సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

వివరాలు 2లో

# ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

(మొదటి పేజీ తరువాయి)

వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగా ణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగ్జజెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్: మార్చి14 (తెలుగు - వెలుగు):** తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజర య్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

# దళితులను తక్కువచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ : ఎంపీ చామల

**హైదరాబాద్:14(తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, అది అందరికి తెలుసునని కాంగ్రెస్ ఎంపీ చామల స్పందించారు. గతంలో బీఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమా నించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేం టో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల ప్రభుత్వ ంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసు కోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చేపల వలకు చిక్కిన కొండచిలువ

**హైదరాబాద్: మార్చి14(తెలుగు - వెలుగు):** పండుగ పూట చేపలు పడదామని చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో వల వేసి చేపల కోసం చూస్తున్నారు. ఇంతలో ఏదో బరువుగా తగలడంతో ఆశగా వలను పైకి గుంజారు. అందులో చేపలకు బదులు కొండ చిలువ ఉండటంతో చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో చోటుచేసుకున్నది. హెూలీ పండుగ సందర్భంగా మత్స్యకారులు గ్రామంలోని ఊర చెరువులో చేపల కోసం వలలు వేశారు. ఈ క్రమంలో జాలర్ల వలలో కొండచిలువ పడింది. ఈ విషయం దావనంలా వ్యాపించడంతో కొండచిలువను చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు.

# బాలకృష్ణ ఇంటి ముందు కారు బీభత్సం

**హైదరాబాద్: మార్చి14(తెలుగు - వెలుగు):** జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం సృష్టించింది. నటుడు బాలకృష్ణ ఇంటి ముందున్న ఫుట్‌పాత్‌పైకి కారు దూసుకుపోయింది. శుక్రవారం తెల్లవారు జామున ఈ సంఘటన చోటు చేసుకుంది. అతి వేగంతో దూసుకువెళ్లిన కారు బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. కారు డ్రైవర్ నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణంగా స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెం.45 మీదుగా చెక్‌పోస్ట్ వైపు వెళు ్తండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

## తెలంగాణలో రేషన్ కార్డులకు

# కొత్త రంగులట..?

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచ నప్రా యం గా తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి బీపీఎల్ కార్డులు, ఎగువన ఉన్నవారికి ఏపీఎల్ కార్డులు ఇచ్చే ఆలోచన ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ట్రైకలర్‌లో బీపీఎల్ కార్డులను, గ్రీన్ కలర్‌లో ఏపీఎల్ కార్డులను పంపిణీ చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.గురువారమిక్కడ అసెంబ్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లా డా రు. "రాష్ట్రంలో 2.8 కోట్ల మంది రేషన్‌కార్డుల లబ్ధిదారులుగా ఇప్ప టికే ఉన్నారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇస్తుంది. కార్డుల తయారీ సంస్థ ఎంపిక కోసం టెండర్లు పిలిచాం. ఆ ప్రక్రి య నెలాఖరులోగా అయిపోతుంది. కొత్త రేషన్‌కార్డుల జారీ ఏప్రిల్‌లో ఉండొచ్చు. కొత్తవారితో పాటు ఇప్పటికే కార్డులున్న వారికి స్మార్ట్‌కార్డులు జారీచేస్తున్నాం.గతంలో పింక్‌కార్డులు ఉన్నవారికి గ్రీన్‌కార్డు లు, తెల్లకార్డు ఉన్నవారికి ట్రైకలర్ కార్డులు వస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భారాస ప్రభు త్వం ఖర్చుచేసిన రూ.లక్ష కోట్లు రాష్ట్రానికి నష్టం వాటిల్లింది. మూ డు బ్యారేజీల వాడకం విషయంలో గత ప్రభుత్వంలా వ్యవహరిస్తే 44 గ్రామాలు, భద్రాచలం పట్టణం కొట్టుకుపోతాయి" అని మంత్రి పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చివరి 50 మీటర్లు ప్రమా దకరమని ఉత్తమ్ అన్నారు. అందుకే అక్కడ రోబోలను వాడుతు న్నామని, దీనికి రాతపూర్వక అనుమతి ఇచ్చామని చెప్పారు.ప్రమాదం జరగకపోతే సొరంగం పనులు రెండేళ్లలో పూర్తయ్యే వన్నా రు. తాను ఇప్పటికే ఏడుసార్లు గెలిచానని, మంత్రిగా ఉన్నానని, మ రే ఆశలు లేవంటూ విలేకరులడిన ప్రశ్నకు ఉత్తమ్ బదులిచ్చారు. భాజపా ఎమ్మెల్యే రామారావు పటేల్ స్పందిస్తూ మీరు ముఖ్యమంత్రి కావాలిగా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు

# 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

(మొదటి పేజీ తరువాయి)

వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుం టామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిం చారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరా లను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టీటీడి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డిది దుష్టపాలన

**● ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా..?: సబితా ఇంద్రారెడ్డి విమర్శలు**



**రంగారెడ్డి, మార్చి14(తెలుగు - వెలుగు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించ కుండా చేయడానికి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుదేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమ్జ్గం÷స్నీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో మాత్రం 46 ఏళ్ల తర్వాత హోలీ ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా నగరంలోని కార్తికేయ ఆలయంలో హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఒకరినొకరు గులాల్ పూసుకుంటూ.. సంబరాలు జరుపుకున్నారు. హోలీ ఊరేగింపు సంభాల్‌లోని ఒక మసీదు ముందు నుంచి సాగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. భస్మ శంకర్ ఆలయం అని కూడా పిలువబడే కార్తీక్ మహాదేవ్ దేవాలయం 1978లో మూసేశారు. మత అల్లర్లు నగరాన్ని కుదిపివేసిన తరువాత.. ఆలయం మూతపడింది. ఈ ఆయంలో46 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 13, 2024న తిరిగి తెరిచారు. ఈ దేవాలయానికి విముక్తి కలిగిన తర్వాత వచ్చిన మొదటి హోలీ ఇది. అందుకే భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో నగర పుర వీధులు గుండా డ్యాన్స్‌లు చేస్తే ఘనంగా హోలీ నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల సంభాల్ పోలీస్ అధికారి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయ్యాయి. 'హోలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. శుక్రవారం నమాజ్ 52 సార్లు చేసుకోవచ్చు. ఎవరికైనా హోలీతో ఇబ్బంది ఉంటే ఇంట్లోనే ఉండండి.' అని సంభాల్ పోలీస్ అధికారి అనుజ్ చౌదరి అన్నారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. సంభాల్‌లోని వివాదాస్పద జామా మసీదుతో పాటు మరో 10 మసీదులను టార్పలిన్లతో కప్పారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య రెండు మతాల పండుగలు సామరస్యంగా జరుపుకున్నారు.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

# దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

**● జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**కామారెడ్డి,మార్చి14(తెలుగు - వెలుగు):** బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.

# విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**రంగారెడ్డి,మార్చి14(తెలుగు - వెలుగు):** ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
15 మార్చి 2025


## ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని,శేష జీవితం ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పొలమూరు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నరాలశెట్టి సుబ్బారావు పదవీ విరమణ సందర్భంగా దంపతులకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందనలు తెలిపి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమ తులసి, ఎన్డీఏ నేతలు సత్తి దేవదాన రెడ్డి, పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

## సత్తెమ్మ తల్లిని దర్శించిన సత్తి దంపతులు



**తెలుగు – వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం గొల్లల మామిడాడ రామ లక్ష్మణ్ లేఅవుట్ లో గల శ్రీ సత్తెమ్మ తల్లి సంబర మహోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరి వెంట వైసిపి నేతలు ద్వారంపూడి ప్రభాకర్ రెడ్డి, ద్వారంపూడి సూర్యనారాయణ రెడ్డి (హంస), ద్వారంపూడి వెంకట రెడ్డి,సబ్బెళ్ళ చిన్న , సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి, మండ రాజారెడ్డి, పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## బాపనమ్మ తల్లికి మొక్కుబడి చెల్లింపు



**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి పాత వూరిలో గల బాపనమ్మ తల్లి ఉపాలయం లో తేతలి విజయ భాస్కర్ రెడ్డి శ్రీలక్ష్మి ( సిరి) దంపతులు,సత్తి ప్రదీప్ రెడ్డి స్వర్ణ లక్ష్మి దంపతులు, వృషాంక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కు బడి చెల్లించుకున్నారు. శుక్రవారం మొక్కుబడి చెల్లించుకున్న అనంతరం సుమారు 500 మందికి పులిహోర ప్యాకెట్లు (ప్రసాదం)పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేతల వీర్రాఘవ రెడ్డి వీర లక్ష్మి దంపతులు,తెలుగు వెలుగు తూ. గో.జిల్లా బ్యూరో సత్తి వెంకట రెడ్డి అరుణ దంపతులు,సత్తి సంతోష్ రెడ్డి వాణి ప్రసన్న దంపతులు,సత్తి రోష్ని అశ్విత రెడ్డి,సత్తి వివిక్తా రెడ్డి, తేతల రామకృష్ణారెడ్డి,తేతల నాగిరెడ్డి,మల్లిడి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ డివిజన్లో ఘనంగా హెూలీ వేడుకలు...

### - డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లో గల పలు ప్రాంతాలలో శుక్రవారం రంగుల రంగేళి హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి.స్థానిక ప్రజలతో కలిసి హెూలీ వేడుకల్లో ఆయన పాల్గొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులతోపాటు పెద్దలతో కలిసి రంగులు చల్లి హెూలీ సంబరాల్లో మునిగితేలారు.



## రెడ్డి సురేష్ శర్మకు స్వర్ణ కంకణంతో సత్కారం



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,వేద పండితులు, దైవజ్ఞ రెడ్డి సురేష్ శర్మకు శుక్రవారం సువర్ణ కంకణం తొడిగి ఘనంగా సత్కరించినట్టు రెడ్డి సతీష్ తెలిపారు.గత ఐదు రోజుల నుండి కర్రి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి వీర కాత్యాయని దంపతుల(అర్తమూరు) ఆధ్వర్యంలో శ్రీ సహస్ర పూర్ణ చంద్ర దర్శన మహెూత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో శశాస్త్రయంగా నిర్వహించిన రెడ్డి సురేష్ శర్మని సువర్ణ కంకణం తొడిగి ఘనంగా సత్కరించినట్టు రెడ్డి సతీష్ చెప్పారు. ఈ సందర్భంగా రెడ్డి సురేష్ శర్మ మాట్లాడుతూ కంకణ ధారణతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హంపీస్ బౌల్డర్స్, హంపీస్ విస్కర్స్, హంపీస్ ఫెదర్స్ రిసార్ట్స్ అధినేత దాట్ల వెంకటపతి రాజు నీలవేణి దంపతులు,ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ దిగ్గజం కలిదిండి కృష్ణంరాజు విజయలక్ష్మి దంపతులు (యూపీ), వసుధ ఫార్మా కెమ్ లిమిటెడ్ మంతెన వెంకటరామరాజు వరలక్ష్మి దంపతులు, ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ నల్లమిల్లి వీర్రెడ్డి,చిర్ల రామన్న కాపు, కర్రి వికాస్ రెడ్డి గాయత్రి దంపతులు దంపతులు, మహిళా పారిశ్రామికవేత్త జయ,డాక్టర్ ఉషా సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి నవహ్నిక బ్రహ్మోత్సవాలు





శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి నవహ్నిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా 24-3-2025 సోమవారం ఉదయం 11-45 నిమిషాలకు శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కల్యాణోత్సవం. అన్నదానం చేయు దాత శ్రీ మానస బాల్ రాజ్ గౌడ్ , (శ్రీ వినాయక ఫైనాన్స్ కమ్యూనికేషన్స్) వర్తక సంఘము అధ్యక్షులు ,గ్రామం: వీరన్న గూడెం (బొంతపల్లి) మున్సిపాలిటీ – గుమ్మడిదల జిల్లా:సంగారెడ్డి తెలంగాణ. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కల్యాణోత్సవం రోజున భక్తులు అందరు అధిక సంఖ్యలో వచ్చి స్వామి అమ్మవారికి దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు. గత 11 సంవత్సరాల నుండి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవం రోజు శ్రీ . బాల్ రాజ్ గౌడ్ గారు అన్నదాన కార్యక్రమం చేస్తు స్వామి అమ్మవారి సేవలో పాల్గొంటున్నారు.

## జగద్గిరిగుట్ట సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రంగుల హెూలీ వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హెూలీ పండుగ పర్వదినం సందర్భంగా జగద్గిరిగుట్ట సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రంగుల రంగేళి హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి హిల్స్ లోని జగద్గిరిగుట్ట సాగర సంగం ఆవరణలో హెూలీ ని పురస్కరించుకొని మహిళలు వివిధ రకాల రంగులను చల్లుకొని హెూలీ సంబరాల్లో ఘనంగా పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆట, పాటలు నిర్వహించి పలువురుని అలరించారు, ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘంతో పాటు సగర యువజన సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.



## హెూలీ పండుగ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హెూలీ పండుగ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు నివాసం దగ్గర స్థానిక మహిళలు, పిల్లలు మరియు శానిటేషన్ సిబ్బందితో కలిసి హెూలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హెూలీ అనేది స్నేహం, ఐక్యత, ఆనందం యొక్క సంకేతం అని పేర్కొన్నారు. ఈ పండుగను అంతులేని తేడాలు మర్చిపోతూ, ప్రేమ మరియు ఐక్యతను పెంపొందించేలా ప్రకృతి సిద్ధంగా తయారైన రంగులతో జరుపుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ జీవితం హెూలీ పండుగ లాగా రంగులమయం కావాలని కోరారు.



## జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై మంత్రి హామీ

- టియుడబ్ల్యూ జే త్వరలో సమావేశం
- టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహా హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## అధైర్యపడవద్దు... అండగా ఉంటాం..

- బాధిత కుటుంబాల పరామర్శచలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య








**తెలుగు వెలుగు,కామేపల్లి :** అధైర్య పడవద్దు అండగా ఉంటానని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధిత కుటుంబాలకు భరోసానిచ్చారు. శుక్రవారం కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించి వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు సక్కుబాయి కుటుంబాన్ని పరామర్శించి టాక్రియ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన అంబడిపూడి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్ చౌదరి,ఎస్ కె.ఫతేమహమ్మద్,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జలపూడి రాంబాబు,మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,దేవేండ్ల రామకృష్ణ,పార్టీ నేతలు దొడ్ల వేణు,అనురాధ,చల్ల మల్లయ్య, బానోతు నరసింహ నాయక్, దశబరి నాథ్,తోటకూరి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో స్థానిక బసవేశ్వర మందిరంలో వీరశైవ లింగా సమాజం వారి ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా హెూలీ వేడుకలు నిర్వహించారు , అనవాది ప్రకారం ఉదయము 5 గంటలకు కామాదానం చేసి బసవేశ్వర మందిరంలో భజన నిర్వహించారు, అనంతరం సభ్యులందరూ సహజ రంగులు వేసుకున్నారు, ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు అన్మిశెట్టి రాచప్ప, కాశెట్టి రమేష్, సిందోల్ రవి, బిక్కనూరు సురేష్ ,దేశెట్టి శేఖర్, మోకిలా శేఖర్, కొండాపురం సతీష్, బీర్నలి రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, దుద్దాల విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశం,వీరు,వైద్యనాథ్,నర్సింల,



# సుమిత్ర నగర్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంగం నేతలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో 10 లక్షల మంది మున్నూరు కాపులతో జరగబోయే సమావేశం జయప్రదం చేయడానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు కూకట్ పల్లి వివేకానంద నగర్ 122 డివిజన్ లో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం లో తెల్ల హరికృష్ణ పటేల్, నిరంజన్ పటేల్ ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేములవాడ మున్నూరు కాపు నిత్యానదాన సత్రం ఉపాధ్యక్షులు చింతపంంటి భూమయ్య పటేల్, మూసాపేట్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ పటేల్ వారి ఆదేశాల మేరకు ఆలయ ప్రాంగణంలో వివేకానంద నగర్ 122 డివిజన్ బాగ్ అమీర్, కూకట్ పల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అల్లం మహేష్ కుమార్ పటేల్, కార్యదర్శి ఆకుల బాలకృష్ణ పటేల్, కోశాధికారి మన్నె కమలాకర్ పటేల్ తో కలిసి కార్యాచరణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ పటేల్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం కూకట్ పల్లీ సర్కిల్ లో ఉన్న 12 డివిజన్ లో (హైదర్ నగర్ నుంచి బోయిన్పల్లి) వరకు ఉన్న మున్నూరు కాపులందరినీ కలిసి రేపు పెరేడ్ గ్రౌండ్ మైదానంలో జరగబోయే సమావేశాన్ని జయప్రదం చేయడానికి కార్యాచరణలను రూపొందించు కోవడానికి సమావేశాలను ఏర్పరుస్తున్నారని తెలియజేశారు. కావున ఈ 12 డివిజన్ లో ఉన్న మన మున్నూరు కాపులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా చింతపంంటి భూమయ్య పటేల్, తూము శ్రీనివాసరావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని మున్నూరు కాపు సంఘాల నాయకులను కలుపుకొని సలహాలు సూచనలను తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సురేష్, కిరణ్, వేణు, శేఖర్, వీరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండగ సందర్భంగా సదాశివపేట పట్టణంలో ఏర్పాటు చేసిన బందోబస్తును జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ పర్యవేక్షించారు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో ఎస్పీ పర్యటన అనంతరం సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల పరిశుభ్రత ను పరిశీలించారు అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను తగ్గించాలని యస్. హెచ్. ఓ కు సూచనలు చేశారు. సూచనలు చేశారు ప్రతి ఒక్కరితోనో మర్యాదగా మాట్లాడాలని, ఫిర్యాదు సమస్యను ఓపిగ్గా విని, సత్వర న్యాయం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు.

# దమ్ముంటే ఫేస్ టు ఫేస్, లేదంటే ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి, నీ సొమ్మేం తినట్లేమో తెలంగాణలో, నిరంతరం ప్రజల కోసం పనిచేసే స్పీకర్ గడ్డం ప్రసాద్కే, నీ ఇష్టానుసారంగా మాట్లాడితే, ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సుధాకర్



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 14 బంట్వారం:** నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడలే జగదీశ్వర్ రెడ్డి, ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఖబర్దార్, గురువారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ పై మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మీడియా సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అభిమాని సుధాకర్ శుక్రవారం రోజు మాట్లాడుతూ. బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గౌరవప్రదమైన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ యైన గడ్డం ప్రసాద్ పై దళితుడైన నేపంతోనే అహంకారాన్ని ప్రదర్శిస్తూ, బెదిరించినట్టు మాట్లాడడం చాలా విచారకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్వర్ రెడ్డి గత 10 ఏండ్లుగా మంత్రిగా ఉండి కూడా అసెంబ్లీలో ఏ విధంగా ప్రవర్తించాలి నడుచుకోవాలనే విధానాన్ని విస్మరిస్తూ తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు. సభ నీ సొంతం కాదు అనే దుహంకారాన్ని ప్రదర్శించడం..కేవలం దళిత స్పీకర్ ఉండడం వల్లనే జీర్ణించుకోలేక చేసిన వాక్యాలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీశ్వర్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని, ఇంకా ప్రభుత్వం తగు చర్య తీసుకుని ఆయన వెంటనే సస్పెండ్ చేయాలని, లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# ఘనంగా బి.ఆర్.ఎస్ నేత దూనేపూడి సత్య ప్రకాష్ జన్మదిన వేడుకలు...

● పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కోఆర్డినేటర్ సతీష్ అరోరా...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోనెపూడి సత్య ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సత్య ప్రకాష్ జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులుపవన్ కుమార్. రాజశేఖర్ రెడ్డి. శరత్. నాగేశ్వరరావు. లక్ష్మణ్. చిక్కం వంశీ. అనిల్. చందు.పాతూరు గోపి. సాయి శ్రీనివాస్.రాజేష్ రాయ్. దినేష్. జస్వంత్ .ప్రభాకర్. నాని. సురేష్. దేవరాజ్. తదితరులు పాల్గొన్నారు.ద

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో హోలీ సంబరాలు











**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పోలీసు గ్రౌండ్స్ నందు ఏర్పాటు చేసిన హోలీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు స్వయంగా పాల్గొని అధికారులకు సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభ్యాంక్షలు తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు.బలవంతపు రంగులు పూయడం, మద్యం తాగి, వాహనాలు నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు.మద్యం సేవించి చెరువులు, కుంటలకు వెళ్లరాదని, జలాశయాల వద్ద లోతట్టు ప్రాంతాలలో తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# శవయాత్రగా జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 14 బంట్వారం:** బంట్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో స్పీకర్ గారిపై అనుచిత వాక్యలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు,బంట్వరం మండల కేంద్రంలో బస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం రోజు దిష్టిబొమ్మకు చెప్పులతో కొట్టుకుంటా దిష్టిబొమ్మను ను దహనం చేసిన ఈ సందర్భంగా బంట్వారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గౌరవప్రదమైన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ యైన గడ్డం ప్రసాద్ పై దళితుడైన నేపంతోనే అహంకారాన్ని ప్రదర్శిస్తూ, బెదిరించినట్టు మాట్లాడడం చాలా విచారకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్వర్ రెడ్డి గత 10 ఏండ్లుగా మంత్రిగా ఉండి కూడా అసెంబ్లీలో ఏ విధంగా ప్రవర్తించాలి నడుచుకోవాలనే విధానాన్ని విస్మరిస్తూ తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు. సభ నీ సొంతం కాదు అనే దుహంకారాన్ని ప్రదర్శించడం..కేవలం దళిత స్పీకర్ ఉండడం వల్లనే జీర్ణించుకోలేక చేసిన వాక్యాలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీశ్వర్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని, ఇంకా ప్రభుత్వం తగు చర్య తీసుకుని ఆయన వెంటనే సస్పెండ్ చేయాలని, లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు


# బడుగు బలహీన వర్గాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి: బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బడుగు బలహీన వర్గాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది పనిచేస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని బేగంపేట్ డివిజన్ చెందిన గంశత్ రౌత్ కిముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60 వేల రూపాయలు మంజూరయ్యాయి. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండిరమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కూకట్పల్లి ఏం సి డైరెక్టర్ అరుణ్, బోయిన్పల్లి ఏం సి డైరెక్టర్ అస్లాం, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బి.ఎం.ఆర్ రెసిడెన్సీలో ఘనంగా హోలీ వేడుకలు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ శ్రీనివాస్ కాలనీలోని బిఎంఆర్ రెసిడెన్సీలో హోలీ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను చిన్న పెద్ద అందరు కలిసి రంగులు చల్లుకుంటూ సంబురంగా గడిపారు. డీజే పాటలు సంస్కృతిగా నృత్యాలతో వేడుకలు అంబరాన్ని అంటాయి. మధ్యాహ్నం అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం లో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్, మురారి, శ్రీనివాస్, ఆకుల వాసు, సుమన్ బాబూ, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి చైతన్య కుమార్ రెడ్డి, కోహిర్ నాగరాజు, గోపి కృష్ణ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మైల్ కుటుంబం.... హోలీ సంబరాలు

చిన్న మైల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి వారి నివాసంలొ మిత్రులు మరియు కార్యకర్తలతో కలిసి హోలీ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజి రెడ్డి గారు మాట్లాడుతూ సప్త వర్ణాలు చిరుజల్లులుగా మారిదేహాన్ని తడిపే రంగుల వేడుక హోలీఆత్మీయులతో ప్రేమానుబంధాలువసంతంలా వికసించాలా చేసే సంబరం హోలీరాధాకృష్ణుల ప్రేమ గీతాల గాన విభావరి మధుర హోలీ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అందమైన హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు



# దళితల బిడ్డ జోలికొస్తే ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి. అంటూ పి నర్సింలు డిమాండ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, దళితులు అంటే ఎందుకు చిన్న చూపు, దమ్ముంటే మా దళితులతో, ఫేస్ టు ఫేస్ మాట్లాడి, గెలవండి లేదంటే, మీ అంతు చూస్తాం, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అందర్నీ సస్పెండ్ చేయాలని డిమాండ్

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 14 బంట్వారం:** దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు చిన్న చూపు అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ కోఆర్డినేటర్ రాష్ట్ర కమిటీ నర్సింలు అన్నారు. శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ కోఆర్డినేటర్ రాష్ట్ర కమిటీ,



పి.నర్సింలు మా ప్రతినిధి ఫోన్లో మాట్లాడుతూ, నిండు అసెంబ్లీలో అత్యంత గౌరవమైన హోదాలో ఉన్న స్పీకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి నస్పెండ్ చేయడమే కాకుండా శాసన సభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. దళిత స్పీకర్ అయినందుకే ఆయన పై అగ్రకులానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి చిందులు వేయడం తగదని హెచ్చరించారు. జగదీశ్వర్ రెడ్డి దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని ఎడల ఆయనను అడుగడుగునా అడ్డుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దళితులు అంటే గౌరవం లేదని మరోసారి అసెంబ్లీలో రుజువయిందని అన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
15 మార్చి 2025


# తెలంగాణలో రేషన్ కార్డులకు కొత్త రంగులట..?




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఉగాది నుం డి రేషన్ కార్డులకు కొత్త రంగులు రూపు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో ఈ మార్పులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పౌర సరఫరాల శాఖ ఇప్ప టికే పలు డిజైన్లను సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. దారిద్య రేఖకు పై న (ఏపిఎల్) కుటుం బాలకు గులాబీ బదులుగా ఆకు పచ్చకార్డులు ( అవసరమైతే మూడు) మంజూ రు చేయనున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ ఎ ల్ కుటుంబాలకు గులాబీ రంగు రే షన్ కార్డులు ఉన్నప్పటికీ త్వరలో వీటిని హరిత (గ్రీన్) రంగులోకి మార్చే అవకాశం ఉంది.దారిద్య రేఖ కు దిగువన (బీపీఎల్ ) కుటుంబాలకు మూడు రంగుల (త్రివర్ణ) కా ర్డులను ఇచ్చే యోచనలో ప్రభు త్వం ఉందని విశ్వ సనీయ వర్గాల కథనం. ఇది నూతన విధానంలో భాగంగా ఉండే అవకాశం ఉందని ఒక విదమైన సంకేతాలు వెలువ డుతున్నాయి. అసెంబ్లీలో చర్చ త్వరలో అధికారిక ప్రకటన రేషన్ కార్డుల్లో మార్పులపై అసెంబ్లీ స మావేశాల్లో సభ్యులు చర్చించారు. త్వరలో ప్రభు త్వం దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.పౌరసరఫరాల శాఖ స మగ్ర ప్రణాళిక ఈ కొత్త మార్పుల కో సం పౌరసరఫరాల శాఖ ఇప్పటికే పలు డిజైన్లను రూపొందించింది. వీటిని పరీక్షించిన అనంతరం అమ లుకు ప్రభుత్వం ఆమోదం తెలుపనుంది.**రెండు రకాలుగా ఉంటాయి: మంత్రి ఉత్తమ్ రెడ్డి...** రేషన్ కార్డులు ఇక రెండు రకాలుగా ఉంటాయని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచ నప్రా యం గా తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి బీపీఎల్ కార్డులు, ఎగువన ఉన్నవారికి ఏపీఎల్ కార్డులు ఇచ్చే ఆలోచన ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ట్రైకలర్‌లో బీపీఎల్ కార్డులను, గ్రీన్ కలర్‌లో ఏపీఎల్ కార్డులను పంపిణీ చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.గురువారమిక్కడ అసెంబ్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లా డా రు. “రాష్ట్రంలో 2.8 కోట్ల మంది రేషన్‌కార్డుల లబ్ధిదారులుగా ఇప్ప టికే ఉన్నారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇస్తుంది. కార్డుల తయారీ సంస్థ ఎంపిక కోసం టెండర్లు పిలిచాం. ఆ ప్రక్రి య నెలాఖరులోగా అయిపోతుంది. కొత్త రేషన్‌కార్డుల జారీ ఏప్రిల్‌లో ఉండొచ్చు. కొత్తవారితో పాటు ఇప్పటికే కార్డులున్న వారికి స్మార్ట్‌కార్డులు జారీచేస్తున్నాం.గతంలో పింక్‌కార్డులు ఉన్నవారికి గ్రీన్‌కార్డు లు, తెల్లకార్డు ఉన్నవారికి ట్రైకలర్ కార్డులు వస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భారాస ప్రభు త్వం ఖర్చుచేసిన రూ.లక్ష కోట్లు రాష్ట్రానికి నష్టం వాటిల్లింది. మూ డు బ్యారేజీల వాడకం విషయంలో గత ప్రభుత్వంలా వ్యవహరిస్తే 44 గ్రామాలు, భద్రాచలం పట్టణం కొట్టుకుపోతాయి” అని మంత్రి పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చివరి 50 మీటర్లు ప్రమా దకరమని ఉత్తమ్ అన్నారు. అందుకే అక్కడ రోబోలను వాడుతు న్నామని, దీనికి రాతపూర్వక అనుమతి ఇచ్చామని చెప్పారు.ప్రమాదం జరగకపోతే సొరంగం పనులు రెండేళ్లలో పూర్తయ్యే వన్నా రు. తాను ఇప్పటికే ఏడుసార్లు గెలిచానని, మంత్రిగా ఉన్నానని, మ రే ఆశలు లేవంటూ విలేకరులడిన ప్రశ్నకు ఉత్తమ్ బదులిచ్చారు. భాజపా ఎమ్మెల్యే రామారావు పటేల్ స్పందిస్తూ మీరు ముఖ్యమంత్రి కావాలిగా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు: మేడిపల్లి తహసీల్దార్ హసీనా

**● రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్ ఫిర్యాదుతో విధులకు అటంకం కల్గించిన ఇద్దరిపై కేసులు...**



**మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్, మార్చి 14:** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హసీనా అన్నారు.మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 63/28 నుండి 63/39 వరకు గల ప్రభుత్వ భూమిని అక్రమించి ఇంటి నిర్మాణం చేశారు. ప్రభుత్వ భూమిని అక్రమణపై ఫిర్యాదుతో తహసీల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్ఐ రాకేష్ పరిశీలించి ఇంటిని కూల్చివేశారు.దీంతో అక్రమదారులైన రవికుమార్,పుష్ప జెసిబికి అడ్డు వచ్చి దుర్భాషలాడుతూ ఆర్ఐ,రెవిన్యూ సిబ్బందిని అడ్డగించారు.దీంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేశామని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గొవింద్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు తహసీల్దార్ హసీనా మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించమన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.దళారులను నమ్మి ప్రభుత్వ భూముల్లో స్థలాలు కొనవద్దని తెలిపారు.

# చెంగిచెర్ల శాంతివనం పార్కులో హోలీ సంబరాలు

**● ఎస్సీ, ఎస్టీ, బీసీ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరసింహ నాయక్**

**మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, చెంగిచెర్ల, మార్చి 14:** మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం హోలీ పండుగ పురస్కరించుకొని బోడుప్పల్ లోని చెంగిచెర్ల ప్రాంతంలో ఉన్న శాంతివనం పార్కులో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులు చల్లుతూ ఒకరికి ఒకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నరసింహ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంద్రధనస్సులోని ఏడు రంగుల లాగా మన జీవితం కూడా సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో రంగుల మయమైన హోలీ పండుగలా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ నవీన్ రెడ్డి ప్రవీణ్ మధు వినయ్ నితిన్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు



# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై ఆగ్రహ జ్వాలలు

**● సస్పెండ్ చేయడం అంటే ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నమే. మంద సంజీవరెడ్డి, మీసాల కృష్ణ**





**మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్, మార్చి14:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపుమేరకు మాజీ మంత్రి మల్లారెడ్డి ఆదేశానుసారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం శాసనసభలో తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కేసీఆర్ కు వెన్ను దన్ను గా ఉండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నిరంతరం కృషి చేసిన సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసినందుకు నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వం జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీలో సస్పెండ్ చేసినందుకు నిరసనగా శు క్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మీసాల కృష్ణ, మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, కొత్త రవి గౌడ్, కాటపల్లి రామచంద్ర రెడ్డి, బాన్ దారం శ్రీధర్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జిలు పార్టీ అధ్యక్షులు యూత్ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కుక్కల రాజు జన్మదిన వేడుకలు



**మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, మార్చి 14:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు,శ్రీ వైష్ణవి అసోసియేషన్ అధ్యక్షుడు కుక్కల రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి బిక్షపతి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు కలిసి రాజు ముదిరాజ్ కు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, శ్రీ వైష్ణవి అసోసియేషన్ కమిటీ సభ్యులు మరాటి మత్స్యగిరి,కుక్కల స్వామి, వెంకటేష్,రాజు యాదవ్, సాయికిరణ్,రాజు,చందు, కిట్టు,అనిల్,వాసు,రాము, అఖిల్,ఓంకార్,ప్రణయ్, నవీన్, ప్రవీణ్,సాయి చరణ్,యశ్వంత్,మధు,కిరణ్,బాలు,లక్ష్మి ప్రసాద్,రాము,కుమార్, రమేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా “ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్” పాల్గొన్న విద్యార్థులు

**పొత్కపల్లి:** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కపల్లిలో కన్నుల పండుగగా ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ భాగంగా గురువారం పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కార్యక్రమం చాలా అట్టహాసంగా, కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల నుండి సుమారుగా 200 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి విద్యార్థులు వారి పాఠశాలలో ని మౌళిక సదుపాయాలు, ఐఎఫ్ పి బోర్డ్స్ , సైన్స్ ల్యాబ్, స్పోర్ట్స్ రూం, లైబ్రరీ తదితర సౌకర్యం ల గురించి సవివరంగా వివరించడం జరిగింది. అలాగే పొత్కపల్లి పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్నటువంటి కృషి, బోధన సౌకర్యాల గురించి ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి విద్యార్థులకు తెలియ చెప్పడం జరిగింది. ప్రతి సంవత్సరం ఎడ్యుకేషనల్ టూర్ , అదేవిధంగా, డ్రాగన్స్ కుంగ్ – ఫు వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ కొండిల్ల సదానందం ఆధ్వర్యంలో కుంగ్ – ఫు, కిక్ బాక్సింగ్ సెల్ఫ్ డిఫెన్స్,శిక్షణ నేర్పించడం జరుగుతుంది. అదేవిధంగా నిపుణులతో ముఖాముఖి, సైన్స్ దినోత్సవం, గణిత దినోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు లాంటి అనేక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాధికారి మాట్లాడుతూ... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి లో చదివే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి సౌకర్యాలను కల్పిస్తుందని ఇట్టి సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలువేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.అలాగే పొత్కపల్లి గ్రామ, పరిసర గ్రామాల ప్రజలంతా వారి పిల్లల చదువుకు సంబంధించి దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ పాఠశాలలో అనవసరంగా ఫీజులు చెల్లించి డబ్బులు వృథా చేసుకోరాదని, కార్పొరేట్ సౌకర్యాలు కలిగినటువంటి పొత్కపల్లి ఉన్నత పాఠశాలలోనే వారి యొక్క పిల్లలను చేర్పించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాష బోయిన సాంబయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,సంబంధిత అతిథి పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# మాల మహానాడు కమ్యూనిటీ హాల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**మంథని:** శుక్రవారం రోజున మంథని లోని మాల మహానాడు కమ్యూనిటీ హాల్ ను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సందర్శించారు.మంథని మాల మహానాడు నాయకుడు నూకల బానయ్య అనారోగ్యానికి గురికాగా ఆయనను శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మంథని మాల మహానాడు నాయకుల కోరిక మేరకు మాల మహానాడు కమ్యూనిటీ హాల్ లో నాయకులను కలుసుకొని కొద్దిసేపు సంఘం కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గంలోని మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో మాఫియా



**మంథని:** ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి శివారు తీర్థాల కొమురెల్లి సర్వేనెంబర్ 387 ఆరెకరాల 38 గుంటల నుండి నా ఇంటి అవసరం కోసం ముత్తారం తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకుంటే అనుమతి ఇవ్వలేదు.కానీ అక్రమంగా ఎటువంటి అనుమతి లేకుండా అధికారుల పర్యవేక్షణలో అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఇసుక ఎర్ర,నల్ల మట్టి అక్రమ రవాణా జరుగుతున్న ఏ మాత్రం పట్టించుకోని రెవెన్యూ,మైనింగ్ అధికారులు. గురువారం రోజున అర్ధరాత్రి గుట్ట నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ఎర్రమట్టి ట్రాక్టర్ లను అర్ధరాత్రి 1:30 ప్రాంతంలో పట్టుకున్న కానిస్టేబుల్ రమేష్ ఆ ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ తరలించకుండా మధ్యలోనే ఆపేసిన ఘటన ఖమ్మం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గతంలో కూడా చాలాసార్లు 100 కు డయల్ చేసినప్పుడు వచ్చిన ముత్తారం కానిస్టేబుల్ అంతా నా ఇష్టం.ఇది నా కనుసనల్లో నడుస్తుంది. పోలీస్ అనే అహంకారతో,గర్వంతో మాట్లాడుతున్నాడని ఆ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నేను గతంలో సస్పెండ్ అయి మళ్లీ ఉద్యోగంలో చేరాను.?? నువ్వేం చేస్తావని నన్ను బెదిస్తున్నాడని ఆ బాధితుడు వాపోయ్యాడు.ఇప్పుటి కైనా రెవెన్యూ,మైనింగ్ అధికార యంత్రాంగం ఈ సమస్యపై స్పందించి కానిస్టేబుల్ రమేష్ ను విధులు నుంచి తొలగించి అక్రమ మాఫియా వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలని ఒక ప్రకటనలో వారు తెలిపారు.

# పిడిఎస్ రైస్ పట్టికున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**బసంత్ నగర్ : మార్చి 14:** రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజేష్, టాస్క్ ఫోర్సు సిబ్బందితో కలిసి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామం లో ఒక షెడ్ లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారం మేరకు తనిఖీ చేయగా అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు బోయిని పెద్ద రాజాం (గోదావరిఖని),పాస్తం బాబు (కన్నాల), లను అదుపులోకి తీసుకుని, పిడియస్ రైస్ తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆటో ట్రాలీ, నిల్వ ఉన్న 20 క్వింటల్లా బియ్యం, విలువ సుమారు 78,000 రూ” స్వాధీనం చేసుకోవడం జరిగింది. స్వాదినపరుచుకున్న 20 పిడిఎస్ రైస్, ఆటో నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బసంత్ నగర్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది.



## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవంలో మంత్రి లోకేష్

**● సతీసమేతంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పణ**



**మంగళగిరి మార్చ్ 14:-** యుగయుగాల దేవుడు మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 12.00 గం.లకు నిర్వహించిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ప్రభుత్వం తరపున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదపక్షాలన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దేవనకొండ మండల అభివృద్ధి కోసం పాటుపడతాం

**● 70 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**దేవనకొండ మార్చి 14 :-** దేవనకొండ మండలంలో గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేసి మండల అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం దేవనకొండ మేజర్ పంచాయతీ లో 40 లక్షలుఎన్ఆర్ఈజీఎస్ నిధులు, మరియు 30 లక్షలు కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు నిధులు కలిపి 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులతో దేవనకొండ మండలంలో సిసి రోడ్లు ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. దీంతోపాటు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాల బండ్లయ్య, మాజీ సర్పంచ్ బడి గింజల రంగన్న, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, పంచాయతీరాజ్ ఇంచార్జ్ ఏఈ ఉదయ్ కుమార్, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులైన , పి రాజా సాహెబ్, పి సుభాన్,పి రహిమాన్, టి మురళి,బి రామాంజనేయులు, బి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 20000 ఆర్థిక సాయం



**పులివెందుల మార్చి 14:-** పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు తనవంతు గా 20000 ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి ( ఎస్ సిఎస్ ఆర్ ఫంక్షన్ హాల్) ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రఘురామి రెడ్డి మరియు రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి మరియు రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కళలను ప్రోత్సహించడం అభినందనీయం

**- అరంగేట్రం కార్యక్రమంలో యూత్ ఐకాన్ వినయ్ కుమార్ కు ఘన సత్కారం**



**అన్నమయ్య జిల్లా మార్చి 14:**నెల్లూరు పట్టణం లో కస్తూరిబా కళాక్షేత్రం నందు హైన్య రెడ్డి ఆరంగేట్రం కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూత్ ఐకాన్ వినయ్ కుమార్ కు ఘనంగా సత్కరించారు. ప్రాచీన కాలం నుండి సాంస్కృతి సంప్రదాయంలో భాగంగా అంతరించిపోతున్న కళల్లో రంగ ప్రవేశం అనే కార్యక్రమాన్ని చాలా రోజుల తర్వాత నెల్లూరులో అరంగేట్రం పేరుతో గురువు సాంబశివరావు ఈ కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని వినయ్ కుమార్ తెలిపారు .ఇలాంటి మంచి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని వినయ్ కుమార్ తెలిపారు.

## కాశీ పాదయాత్ర పూర్తి చేసిన ఎంవీ శేషయ్యకు ఘన సన్మానం



**పులివెందుల మార్చి14:-** పులివెం దుల పట్టణం నుంచి కాశీకి సుమారు 1635 కిలోమీటర్లు మహాపాదయాత్రగా నడిచి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకొని స్వగ్రామానికి చేరుకున్న తొండూరు మండలం మడూరుకు చెందిన వెంకట శేషయ్య ని ఉదయం గీతా మందిరం నందు శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీఈఓ అల్లం రంగనాయకులు మరియు ఎస్టీయూ సంఘ రాష్ట్ర ఉపాధ్యాయ నేత అంగడి నాగేంద్ర, శ్రీ వీరనారాయణ స్వామి అంధులఆశ్రమ చైర్మన్ రామ్మోహన్, మున్సిపల్ ఆఫీస్ సీనియర్ అకౌంటెంట్ రాఘవేంద్రారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఓం ప్రకాష్ , జర్నలిస్టు మల్లికార్జున తదితరులు ఘనంగా సన్మానించారు. భగవద్గీత భక్త సమాజం ఆధ్వర్యంలో గీత మందిరా ప్రముఖులు తేరా పుల్లారెడ్డి, చిన్న ఆంజనేయులు, రాఘవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభావతమ్మ, అమరావతమ్మ మరియు గీత మందిర్ భాగవత భక్త సమాజం బృందం కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత అంగడి నాగేంద్రలు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పాదయాత్రగా 1635కిలోమీటర్లు 36 రోజులలో నడిచి ఆ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులు అందుకోవడం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. హిందూ ధర్మ సంరక్షణకు, ప్రపంచ శాంతి కోసం వారు చేపట్టిన పాదయాత్ర దిగ్విజం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సన్మాన గ్రహీత కాశి మహా పాదయాత్ర పూర్తి చేసిన మడూరు వెంకట శేషయ్య మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులతో అందరి అభిమానంతో ఆశీస్సులతో ఈ యాత్రను పూర్తి చేయడం జరిగింద న్నారు. ఈ యాత్ర చేయడం తన జీవితంలో ఒక మరుపురాని సంఘటన అని ఆయన వెల్లడించారు. ప్రపంచశాంతి కోరుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం చేపట్టిన ఈ యాత్రలో తనతోపాటు కసునూరు సాంబశివారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారన్నారు. కాశీ మహా పాదయాత్రకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## టమోటా రైతుల కల సహకారం చేసిన ఎమ్మెల్యే

**● 11 కోట్లతో టమోటా ప్రాసెసింగ్ శంకుస్థాపన ● నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం**



**పత్తికొండ మార్చి 14:-** చాలా ఏళ్లుగా రైతులకు పూరిస్తూ వస్తున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి ఎట్టకేలకు పత్తికొండ ఎమ్మెల్యే ఈ శ్యాం కుమార్ శ్రీకారం చుట్టారు. శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం కనక దిన్నె గ్రామం వద్ద 11 కోట్ల రూపాయలతో 2.50 ఎకరాల్లో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బి. నాగరాజు తో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కే. ఈ. శ్యాం కుమార్ అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. అంతేకాకుండా పత్తికొండ చెరువుకు నీళ్లు నింపే కార్యక్రమాన్ని సైతం తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా టమాటా ప్రాసెస్ యూనిట్ ప్రారంభమైతే రైతులకు ఎంతో మేలు చేపడుతుందన్నారు. వారు పండించిన పంట వృధా కాకుండా ఈ ప్రాసెసింగ్ యూనిట్లో భద్రపరిచి ధర వచ్చినప్పుడు అమ్ముకునేందుకు ఎంతో వీలుంటుంది అన్నారు. ఇక రైతులు తమ పంటలను రోడ్డుపై పారవేసే పరిస్థితి కనిపించదని తెలిపారు. ఇక్కడ పరిశ్రమ నెలకొల్పితే రైతులతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు చేసి చూపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నాలుగు సంవత్సరాలలో పత్తికొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో, మంత్రులతో వారితో ఒప్పించి అవసరమైన నిధులు తీసుకువచ్చి పనులు చేయించుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెద్దం శేఖర్ బాబు, పిడి ఉమాదేవి, ఆర్డీవో భరత్ నాయక్, తాసిల్దార్ రమేష్, వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ బొజ్జమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి, బత్తిన వెంకట్రాముడు,సాంబశివరెడ్డి, తుగ్గలి నాగేంద్ర ,రాష్ట్ర కమిటీ నాయకులు,జిల్లా కమిటీ నాయకులు,మండల కమిటీ నాయకులు,గ్రామ కమిటీ నాయకులు,తదితరుల పాల్గొన్నారు.

## వేదాంత హాస్పిటల్స్ లో అత్యాధునిక వైద్య సేవలు: ప్రముఖ వైద్యులు వెల్లడి



**కడప మార్చి 14:-** నగరంలోని ఐటిఐ సమీపంలో వేదాంత హాస్పిటల్స్ లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ దినేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీ మాధుర్య, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ శివ శంకర్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిని వైద్యులతో పాటు, వారి తల్లిదండ్రులు, బంధువులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనరల్ మెడిసిన్ సీనియర్ వైద్యులు డాక్టర్ పి.మురళీ మాధవ్ సహాయ సహకారాలతో జిల్లాలోనే అతిపెద్ద విశాలమైన వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు ఇప్పుడు మన వేదాంత హాస్పిటల్స్ లో అందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అత్యాధునిక క్యాథ్ లాబ్,బ్రెయిన్, స్పెయిన్ కి హోల్ ఆపరేషన్లు, అత్యాధునిక లేజర్ తో కిడ్నీలో రాళ్లు కరిగించుట, అడ్వాన్స్ క్రిటికల్ కేర్ విభాగం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అపార అనుభవం గల డాక్టర్లు, వైద్య సిబ్బంది, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 24 గంటలు సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రత్యేక వైద్య సౌకర్యాలు న్యూరో సర్జరీ, కార్డియాలజీ, కిడ్నీ మూత్ర సంబంధిత వ్యాధులు, లాప్రోస్కోపిక్, జనరల్ మెడిసిన్ ఇన్సెంటివ్ కేర్ స్పెషాలిటీ, షుగర్, గుండె శస్త్ర చికిత్స, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ ఇక్కడే చదివి, ఇక్కడే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలను అందుబాటులోనికి తేవడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడకుండా స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి తేవడం హర్షనీయమన్నారు. ప్రజలకు ప్రయాణపు ఖర్చులు, వైద్య ఖర్చులు తిండి ఖర్చులు పూర్తిగా తగ్గిపోతాయని తెలిపారు. నిపుణులైన డాక్టర్లు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉండడం ప్రజలకు వరం అన్నారు. పేద ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందించే లక్ష్యంతో ఆసుపత్రి నిర్మించడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జయ సోమశేఖర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ మహబూబ్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మృదుల, డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి, డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, వై.యస్. మనోహర్ రెడ్డి, హరి ప్రసాద్, దుర్గాప్రసాద్, టింబర్ డిపో శీను, గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, ఆత్మీయులు పాల్గొన్నారు ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ప్రముఖ వైద్యుల తల్లిదండ్రులు..-జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ దినేష్ కుమార్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా

## తేజస్విని రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే నాయిని

**● గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించిన తేజస్విని రెడ్డి**



**హనుమకొండ, మార్చి 14:** వరంగల్ పశ్చిమ నియోజవర్గ పరిధిలోని 57 వ డివిజన్ పరిధిలో గాంధీనగర్ కాలనీకి చెందిన జిన్నా విజయ్ పాల్ రెడ్డి హేమలత దంపతుల కుమార్తె తేజస్విని రెడ్డి ఇటీవలే విడుదలైన గ్రూప్ -1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించగా విషయం తెలుసుకొని, శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వారి ఇంటికి తేజస్విని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గతంలో గ్రూపు-2 మొదటి ప్రయత్నంలోని మండల పంచాయతీ గా ఎంపికైన విషయం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు.ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని,భవిష్యత్ లో తేజస్వినికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు.కూతురు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలకు ప్రోత్సహించిన తేజస్విని తల్లిదండ్రులను అభినదించారు.ఎమ్మెల్యేతో పాటు గా స్థానిక నాయకులు హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్,నాయిని లక్ష్మా రెడ్డి ,డివిజన్ వాసులు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# బాల భటులు ప్రపంచస్థాయి పౌరులుగా ఎదగాలి

**• పెట్రోల్ లీడర్స్ శిక్షణ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి**



**రాయచోటి మార్చి 14:-** స్కౌట్స్ అండ్ గైడ్స్( బాలభటులు) విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ప్రపంచస్థాయి పౌరులుగా ఎదగాలని జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి కోరారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాలలో ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు 5 రోజులపాటు నిర్వహించిన పెట్రోల్ లీడర్స్ శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎంపికైన 36 పిఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన 272 మంది విద్యార్థులకు స్కౌటిజం పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, నైతిక విలువలు, మానవతా విలువలు, దేశభక్తి, సేవా భావం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి చేర్చడం, గ్రామాల్లో జరిగే వివిధ కార్యక్రమాల సమయంలో స్వచ్ఛందంగా సేవలందించడం, మంచి అలవాట్ల గురించి నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏఎస్ఓసి లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు మార్ల ఓబుల్ రెడ్డి, నాగరాజ, గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, స్వర్ణలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దు



**ప్రొద్దుటూరు మార్చి 14:-** విద్యార్థులు తొందరపాటు నిర్ణయాలతో ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడరాదని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ తెలిపారు. శుక్రవారం వారు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులతో ఇష్టంగా చదవండి "ఆత్మహత్యలు వద్దు-బతికి సాధిద్దాం" అన్న అంశంపై టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చేతన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక స్థితి శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్రమైన ఒత్తిడికి గురవుతూ తల్లిదండ్రుల ప్రేమ అనురాగాలను పక్కనపెట్టి ఇతరత్రా కారణాలతో జరుగుతున్న ఆత్మహత్య సంఘటనలు తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇష్టంగా చదవండి ఆత్మహత్యలు వద్దు బతికి సాధిద్దాం అనే అంశంపై విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని ఉద్దేశంతో కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ బృందం పనిచేస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ముందడుగు వేసి సదస్సులు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని కోరారు. అనంతరం హాస్టల్ నిర్వహణ విద్యార్థుల స్థితిగతులపై చర్చించి హాస్టల్లోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఫరీద్, ఆసిఫ్, హర్ష, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం: ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మార్చి14:-** పులివెందుల పట్టణంలోని వైయస్సార్‌సిపి పార్టీ కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా దర్బార్ లో పులివెందుల నియోజకవర్గం లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు తమ సమస్యలను ఎంపీ అవినాష్ రెడ్డికి వివరించారు ఎంపీ అవినాష్ రెడ్డి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను పేర్కొన్నారు అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వైసీపీ కార్యకర్తకు తమ అండగా ఉంటామని ప్రజా సమస్యల పరిష్కార కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించాలి

**యశోద హాస్పిటల్ నూతన భవనం ప్రారంభం : మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి బ్యూరో వేరు మార్చి 14:**రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి పట్టణంలోని శేఖర్ కేఫ్ ఎదురుగా డా రెడ్డి భాస్కర్ రెడ్డి, డా ఏవి సులోచనలచే ఏర్పాటైన యశోద హాస్పిటల్ నూతన భవన ప్రారంభం సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వాహకులు ప్రజలకు విలువలతో కూడిన వైద్యం అందించాలన్నారు. ప్రజల ఆశీర్వాదాలే లక్ష్యంగా వైద్యం అందిచాలని కోరారు. జిల్లా కేంద్రం ఏర్పాటు తర్వాత రాయచోటిలో ఆధునాతన వైద్యసేవలు ఒక్కొక్కటిగా వైద్యసేవలు అందుబాటులో వస్తుండటం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, గువ్వల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి సమస్యలనైనా సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తినిస్తాయి

**• ఎ.యస్.పి యమ్.వెంకటాద్రి డిఆర్ఓ మధుసూదన్ రావు: ఎ.జి.యమ్ డి.రమణయ్య**





**రాయచోటి మార్చి 14:** డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఆటల పోటీలను అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు చేతులమీదుగా ప్రారంభించారు.రాయచోటి శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ ఆటస్థల మైదానాలలో శుక్రవారం ప్రారంభమైన ఆటలపోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మరో ముఖ్య అతిథి ఎ.యస్.పి యమ్.వెంకటాద్రితోబాటు శ్రీ చైతన్య కడప డివిజన్ ఎ.జి.యమ్ డి.రమణయ్య,ఆర్.ఐ మహబూబ్ బాషాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం స్పోర్ట్స్ టార్చ్ వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థంగా వాలి బాల్,బాస్కెట్ బాల్, సెటిల్,రన్నింగ్ తదితర క్రీడలను ఏర్పాటు చేసిన చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు.కేవలం విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడంవల్ల మానసిక ఉల్లసానిక,శారీరక దారు ఢ్యనికి దోహదపడ తాయన్నారు. తమ పిల్లలందరూ శ్రీ చైతన్య విద్యార్థులేనని వ్యక్తిగతంగా తనకు శ్రీ చైతన్య విద్యాసంస్థలపట్ల అపార మైన గౌరవం ఉందన్నారు. ఎ.ఎస్. పి వెంకటాద్రి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యాసంస్థలు పిల్లలకు చదువుతప్ప ఇతరత్రా నేర్పించరనన్నారు.అయితే శ్రీ చైతన్య విద్యాసం స్థలు మాత్రమే చదువు తోపాటు ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు చిత్రకళలు మార్షల్ ఆర్ట్స్ నేర్పించడంతో పిల్లల్లోని నైపుణ్యాలు వెలికితీస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన శక్తి టీం లను రాయచోటి శ్రీ చైతన్య స్కూల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు!అనంతరం అతిథులను ఆర్.ఐ మహ బూబ్ బాషా సన్మానించారు.ఆటల్లో గెలుపొందిన విజేతలకు ఎ.జి.యం డి.రమ ణయ్య చేతులమీదుగా అవార్డు లతో పాటు షీల్డ్ లు మొమెంటో లను అందజేసి అభినందించారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ లు కళాభారతి సుధాకర్ రెడ్డి, శివార్జునరెడ్డి, సుబ్బయ్య, సుబ్బోజి, నాగనరేంద్ర, రాధిక కోఆర్డినేటర్ కుటుంబరావు వైస్ ప్రిన్సిపల్ జీవానందం డీన్లు, ఇన్చార్జీలతోబాటు వ్యాయామ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హెూమాలు



**ప్రొద్దుటూరు మార్చి 14:-** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఫాల్గుణ పూర్ణిమ సందర్భంగా శుక్రవారం ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, చండీ మహా హెూమాలు దేవాలయంలో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు, వేద పాఠశాల గురువు, శిష్య బృందం పాల్గొన్నారు.

# మూర్చ వ్యాదికి రెగ్యులర్ మెడికల్ క్యాంపు: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్

**రాయచోటి మార్చి 14:-** ప్రధానంగా నిరుపేద ప్రజానీకానికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిబిఆర్ పౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ, ఎం డి ఎం న్యూరాలజీ (%+వఅ%.,) సహకారంతో ఫిట్స్ మెడికల్ క్యాంపు ఆదివారం నిర్వహించబడుచున్నట్లు ఫిట్సాక్యాంపు నిర్వహిస్తూ ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారనీ ఫిట్స్ (మూర్ఛ) జబ్బుతో ఇబ్బంది పడుతున్న వారికి ఉచిత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామనీ ఇందులో హాజరు అయినవారు ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా చూపించకోవచ్చునని ప్రతి రెండు నెలలకు ఒకసారి శ్రీ పద్మావతి షుగర్, బి.పి. థైరాయిడ్ క్లినిక్ మదనపల్లె రోడ్, ఎం.జి.గ్రాండ్ ప్రక్కన, రాయచోటి. లో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబడుతుందని లయన్ హరినాథ్ రెడ్డి తెలిపారు రోగులకురెండు నెలలకు సరిపడు మందులను ఫిట్స్ పేషంట్లకు ఉచితంగా ఇవ్వబడును (ఈ ఒక్క సారికి). కనుక ప్రధానంగా నిరుపేద ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఎ ఉపయోగించు కోవలసినదిగా కోరారు తదుపరి కాంపు మే 18 వ తేది, 2025మరిన్ని వివరములకులయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ లయన్ పి.హరినాథ రెడ్డి, వ్యవస్థాపకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్, మరియు జనవిజ్ఞాన వేదిక, అన్నమయ్య జిల్లా. సెక్రటరి : లయన్ బి. ప్రకాష్ రెడ్డి : సెల్: 9395398346 అధ్యక్షులు కార్యదర్శిలయన్ పి.శివారెడ్డిలయన్ యన్. ఇందాద్ అహమ్మద్ లయన్ జి. కిషోర్ కుమార్ రెడ్డి 7989797099, 7396714411, 8790944061 లు తెలిపారు

# టెన్త్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

**ప్రొద్దుటూరు మార్చి 14:-** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఈ నెల 17 నుంచి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వద్ద బస్ పాస్ లేకపో యినా హాల్ టికెట్ చూసి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఎక్కిం చుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పబ్లిక్ హాలిడే రోజుల్లోనూ పరీక్షలు ఉంటే అనుమతించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారం కొరకు ఎంపీని కలిసిన మండల వైకాపా నాయకులు

**• తమ సమస్యలను పరిష్కరిస్తామన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి.**

**వేముల మార్చి 14:-** మండల పరిధిలోని పలు సమస్యల పరిష్కారం కొరకు కడప పార్లమెంట్ సభ్యులు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి,జెడ్పిటిసి కోకటం వెంకట బైపిరెడ్డిలు కలిసి విన్నవించారు. శుక్రవారం ఉదయం పులివెందుల పట్టణ పరిధిలోని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ లో వారు ఎంపీ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లగా..ఎంపీ ఆ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సానుకూలంగా స్పందిస్తూ ఎంపీ తమకున్న సమస్యలను తొందరలో పరిష్కార మార్గం చెబుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిలో జరిగే. ..ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్.

**• సదస్సును మాలలు విజయవంతం చేయాలి**



**రాజంపేట మార్చి 14:-** హాలో మాల చలో తిరుపతి ఎస్సీ వర్గీకరణ. క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 23 న తిరుపతిలో జరగబోవు రాయలసీమ మాలల సింహగర్జన జయప్రదం చేయాలని అనగా శుక్రవారం రాజంపేట పట్టణము ఆర్ అండ్ బి బంగ్లాలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న రాయలసీమ మాలల జేఏసీ అధ్యక్షులు యామల సుదర్శన్ ఉపాధ్యక్షులు జేవి రమణ మాట్లాడుతూ ప్రియమైన మిత్రులారా 2024 ఆగస్టు ఒకటో తేదీన గౌరవ సుప్రీంకోర్టు జస్టిస్ చంద్ర చూడు 7 మంది న్యాయవాదులతో ఇచ్చిన తీర్పు అనేకన్నా సలహాలు సూచనలు రాజ్యాంగ వ్యతిరేకం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి విరుద్ధం ఇది మోడీ ప్రభావిత తీర్పు అంతేకానీ రాజ్యాంగం పరంగా ఇచ్చిన తీర్పు కాదు 2004లో గౌ,, సుప్రీంకోర్టు ఐదు మంది న్యాయమూర్తులతో ఇవి చెన్నయ్య వి ఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కేసులో రాజ్యాంగం పొలాల్లోకి వెళ్లి ఎస్సి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని చేయాలంటే పార్లమెంటులో 341 అధికరణను సవరించాలని తెలిపారు ఈ తీర్పు మేరకు పంజాబ్ హర్యానా తమిళనాడులో వర్గీకరణ కొట్టివేయడం జరిగింది మన రాష్ట్రంలో మాలలో ఏకమై తిరుపతిలో జరగబోవు మాలల సింహగర్జనకు భారీ ఎత్తున తరలిరావాలని మాలల జేఏసీ నాయకులు పిలుపునిస్తున్నారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు ప్రభాకర్ మాలల జేఏసి ప్రధాన కార్యదర్శి మాలల జేఏసీ ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ ధన శేఖర్ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పూలమరెడ్డి మల్లికార్జున ఉపాధ్యక్షులు జట్టి చిరంజీవి జిల్లా అధ్యక్షులు జనార్ధన సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు చౌడవరం సుబ్బ నరసయ్య సిపిఐ ఎమ్మెల్యే పార్టీ లెబ్రేషన్ జిల్లా కమిటీ సభ్యులు సిగి.చెన్నయ్య ఓబిలి పెంచలయ్య ఎన్ సుబ్బయ్య దండ ప్రసాదు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శాంతయ్య కోడూరు హరినాథ్ కడప జిల్లా అధ్యక్షులు మాల మహానాడు రవి సింగర్ రైటర్ పుండ్రిక కాలవ సుధాకర్ జోరుపల్లి ఓబిలి పెంచలయ్య కన్నయ్య బ్రాహ్మణపల్లి శీను మనోహర్ ఈశ్వరయ్య కొరముట్ల హరి తదితరులు పాల్గొన్నారు

# యం.అగ్రహారంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన నాయకులు

**మద్దికేర మార్చి 14:-** మండలం ఎం అగ్రహారం గ్రామంలో ప్రజలు తాగినట్టు కోసం ఇబ్బందులు పడే వారిని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారు. శుక్రవారం గ్రామంలో వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లను ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్, ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రారంభించారు.యం అగ్రహారం గ్రామానికి నీటి సదుపాయం లేకపోయినందున్న ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ చొరవతో 57.22 లక్షల నిధులతో వాటర్ ట్యాంక్ నీ నిర్మించి వాటర్ సప్లై ని ట్యాప్ ద్వారా నీళ్ల వదిలి ప్రారంభించారు. ఎమ్మెల్యే ఇంత త్వరగా పనులు చేయించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే కృష్ణ గుడి నుండి పోస్ట్ ఆఫీసీ వరకు, పోస్ట్ ఆఫీస్ నుండి యస్ డబ్యూ యం షెడ్ వరకు 30 లక్షల నిధులులతో సీసీ రోడ్లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ తిక్కా రెడ్డి, రాజన్న, ధనుంజయ, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా హెూలీ పర్వదినం

**సంబరాల్లో మునిగి తేలిన చిన్నారులు, యువత**



**ప్రొద్దుటూరు మార్చి 14:-** పాల్గుణ శుద్ద పౌర్ణమి సందర్భంగా వచ్చే హెూళి పర్వదినాన్ని శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన యువత, చిన్నారులు ఉత్సాహంగా ఒకరిపై ఒకరు రంగు చల్లుకుంటూ హెూళి పండుగ జరుపుకున్నారు. విద్యార్థులకు సెలవు రోజు కావడంతో ప్రతి వీధిలో యువత, చిన్నారులు ఈ వేడుకలో భాగస్వాములయ్యారు.

## పౌర్ణమి సందర్భంగా లలితాదేవికి కుంకుమార్చన



**ప్రొద్దుటూరు మార్చి 14:-** పాల్గుణ శుద్ద పౌర్ణమి సందర్భంగా శుక్రవారం పాత మార్కెట్ లోని లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి వారి (అన్నా చెల్లెలు) ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం నుండి స్వామి, అమ్మవారికి విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు, మహా నివేదనం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జర్నలిస్ట్ మధును పరామర్శించిన డాక్టర్ ఎన్.తులసి రెడ్డి



**వేంపల్లి మార్చి 14:-**వేంపల్లి మండలం చింతలమడుగు పల్లి కి చెందిన సీనియర్ పాత్రికేయుడు లోమడ మధు సూధన రెడ్డి అనారోగ్యంతో ఇటీవల హైదరాబాద్ లోనీ స్టార్ హాస్పిటల్ లో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి రావడం జరిగింది. అయితే ఈ విషయం తెలుసుకున్న రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి శుక్రవారం ఉదయం తన ఇంటికెళ్లి పరామర్శించారు. అందులో భాగంగా తన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని,త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి,వినయ్ మరియు తదితరులు ఉన్నారు.

## మంటలు అంటుకుని గడ్డివాములు దగ్ధం

**- సుమారు రూ. 2లక్షలు ఆస్తి నష్టం**

**బొమ్మనహాళ్ మార్చి14:-** మండలంలోని సిద్దరాంపురం గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాములు,వేరశెనగపొట్టు కాలి బూడిదైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కురుబ నాగప్పకు చెందిన 10 ఎకరాల వరిగడ్డి,రాయపురం వన్నూరుస్వామికు చెందిన 2.5 ఎకరాల వేరశెనగపొట్టు గ్రామ శివారులో గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారు.అయితే వాటికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో రెండు వాములు అగ్నికి ఆహుతయ్యాయి.వెంటనే స్థానికులు గమనించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు, సమీపంలోని జిందాల్ ప్యాక్టీరీ నుంచి అగ్నిమాపక యంత్రం రప్పించి మంటలు అదుపు చేసినట్లు స్థానికు పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో సుమారు రూ.2లక్షలు ఆస్తి నష్టం వాటిలిందని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉండవచ్చు అని, అనుమానిసున్నారు,తన పశువులు ఆకలితో అలమటిస్తాయని,తిరిగి పశుగ్రాసం కొనడానికి తమ వద్ద ఆర్థిక స్తోమత లేదని,తమను ప్రభుత్వం అదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## నేటితో ముగిసిన - శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**● నేటి బ్రహ్మోత్సవాల హైలెట్స్**



**కడప రూరల్ మార్చి 14:-** వల్లూరు మండలం మాచిరెడ్డిపల్లె లో ధ్వజారోహనం - మూల విరాట్ కు అభిషేకం - అలంకరణ - హెూమం పూర్ణ కుంభం మంత్రాలతో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి కళ్యాణం - స్వామి కళ్యాణంలో పుత్తా దంపతులు, భక్త జనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మాచిరెడ్డి పల్లె తీరునాళ్ళలో శ్రీ శ్రీ లక్ష్మి నరసింహా కళ్యాణ మహెూత్సవంలో జిల్లా ఎస్పీ ఈజి.అశోక్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం సేద్యపు ఎద్దులు, సినియర్ క్యాటగిరి ఎద్దుల బండ లాగుడు పోటీలను ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి ప్రారంభించారు.ఆలయం లో - శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఊరేగింపు లో స్వామి వారి పల్లకి పుత్తా కుటుంబ సభ్యులు మోశారు. తిరుణాలలో అలరించిన చెక్కబజనలు కోలాటం పోటీలు జరిగాయి. అంతకుముందు ఉదయం చతుః స్థానార్చన, లక్ష్మీనృసింహ మూలమన్త గాయత్రీ. అనష్టుప్ మన, మన్తరాజపదస్తోత్ర, శతాక్షర, సర్వరక్షాకర నృసింహ మన హెూమములు, మహావ్యాహృతి హెూమము, ప్రాయశ్చిత్త హెూమము తదుపరి ఉదయం 9 గంటల నుండి 10 గంటలలోపు శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహాపూర్ణాహుతి, అవభృధము, విశేషారాధానము, శాత్తుమొర. చెక్కభజన పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 15,000/-,రెండవ బహుమతి 10,000/-,మూడవ బహుమతి .5,000/-,ఉదయం 10 గంటలకు అల్లెంగుండు పోటీలు మొదటి బహుమతి 2500/-,రెండవ బహుమతి 1500/-మూడవ బహుమతి 1000/- అనంతరంశ్రీ లక్ష్మీనృసింహస్వామి కళ్యాణ మహెూత్సవం కనుల పండుగగా భక్త జనుల మధ్య కళ్యాణం లో కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి,వారి సతీమణి పుత్తా శ్రీ చైతన్య రెడ్డి,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి వారి సతీమణి పుత్తా సరళమ్మ, పుత్తా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.స్వామి వారి అన్నప్రసాద వితరణ ఉ 8.00 గంటలకు సేద్యపు వృషభరాజములచే రాతిదూలమమొదటి బహుమతి 30,000/-,రెండవ బహుమతి 25,000/-,మూడవ బహుమతి 20,000/-నాల్గన బహుమతి 10,000/-ఐదవ బహుమతి 8,000/-ఆరవ బహుమతి 5,000/- బహుమతులు ప్రధానం చేశారు.

## ఏపీలో క్రీడారంగానికి పూర్వ వైభవం

**● శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల మార్చి 14:-** ఆంధ్రప్రదేశ్ లో క్రీడారంగానికి పూర్వవైభవం చేకూరుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తుందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.పులివెందుల పట్టణంలో కడప జిల్లా హాకీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 34వ సబ్ జూనియర్ బాయ్స్ %డ% గర్ల్స్ కబడ్డీ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇండోర్ స్టేడియంలు, అవుట్ డోర్ స్టేడియంల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి 90శాతం పనులు పూర్తి చేసిందన్నారు,కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేసిందన్నారు.క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా వారిని నిరూత్సాహపరిచిందన్నారుఫలితంగా రాష్ట్రంలో క్రీడారంగం భ్రష్టు పట్టిపోయిందన్నారు.క్రీడారంగం బలోపేతానికి కూటమి ప్రభుత్వంఅధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ముఖ్యంగా విద్యాశాఖామంత్రి లోకేష్ స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4059 ఆట స్థలాలు లేని పాఠశాలలను గుర్తించి ఆట స్థలాల ఏర్పాటుకు జీవోలను తీసుకొచ్చారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ వంటి పట్టణాల్లో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రుపొందించారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని, వారికి కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తుందన్నారు. వారి కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీలను అమలు చేస్తుందన్నారు. అలాగే క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు పీపీపీ విధానాన్ని కూడా అమలు చేస్తున్నామన్నారు. విద్యాసంస్థలలో ప్రతి 100 సీట్లలో 03 సీట్లు క్రీడాకారులకి కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.విజయంతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన పేర్కొన్నారు.ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడా జట్లు పాల్గొని జెండాలు పట్టుకుని మార్చ్ ఫస్ట్ నిర్వహించారు.అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి వచ్చిన టీములోని క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని ప్రోత్సహించి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు.క్రీడా శాఖ అధికారులు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లెలో ఘనంగా హెూలీ సంబరాలు

**● రిషి హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ● హెూలీ ఉత్స వాలు**




**ఓబులు వారి పల్లి మార్చి 14 :-** ఓబులవారిపల్లి మండలంలో పలు గ్రామాలలో పాఠశాలల్లో హెూలీ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రమైన ఓబులవారిపల్లి రిషి హై స్కూల్ కరస్పాండెంట్ యువరాజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకొని చెడిపోయిన మంచి విజయం అనే ర్యాలీ నిర్వహించి పాఠశాలల్లో హెూలీ పండుగ సంబరాలు అంబరాన్నంటే విధంగా రంగులు పూసుకుని ఉత్సవాలను జరుపుకున్నారు మంగంపేట చిన్నవరంపాడు బొమ్మ వరం చెన్నరాజుపూరు పెద్దపురంపాడు చిన్నంపల్లి తదితర గ్రామాలలో హెూలీ ఉత్సవాలు అత్యంత వైభవంగా కులమతాలకు అతీతంగా జరుపుకొని ఆ మహావిష్ణు కు బుక్కులు తీర్చుకుని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పౌర్ణమి సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదానం




**ప్రొద్దుటూరు మార్చి 14:-** టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పేదల పాల్గొని దాదాపు 300 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ నిరంతరయంగా ప్రతి శనివారం పేదలకు అన్నదాన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించడానికి తన శాయి శక్తుల కృషి చేస్తానని ఆయన వివరించారు. ఇందులో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకొని పేదలకు అన్నదానం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరయంగా చేపడుతున్నామని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండు, మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ దేవస్థానం వద్దఅన్నదాన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, డ్రైవర్ బాషా, సునీల్, గోపవరం సుబ్బరాయుడు, హరీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ నరసింహ








**మంగళగిరి మార్చ్ 14:** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉత్సవాల్లో ఆఖరి ఘట్టమైన స్వామివార్ల దివ్య రథోత్సవం వైభవంగా జరిగింది. తొలుత అర్చక స్వాములు స్వామివార్ల ఉత్సవ మూర్తులను వేదమంత్రోచ్చరణల మధ్య తీసుకొని వచ్చి రథంపై అధిష్టింపజేశారు. అనంతరం స్వామివార్లను రంగురంగు పూలమాలలు, గజమాలలతో శోభాయమానంగా అలంకరించారు. రథంను కూడా నూతన వస్త్రాలు, పూలమాలలు, గజమాలలు, భక్తుల సమర్పించిన గుమ్మడికాయలతో అందంగా అలంకరించారు. రథోత్సవంలో స్వామివార్లకు దేవస్థానం ప్రధాన అర్చకులు దివ్య అనంత పద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. రథం ఎదుట శాలివాహనులు ఆనవాయితీగా కుంభం(అన్నం) వారబోశారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరై స్వామివార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం వారు రథం లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవం దేవస్థానం వద్ద రథశాల నుండి ప్రారంభమై మెయిన్ బజార్, శాసనస్తంభం, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్ మీదుగా మిద్దె సెంటర్ కి చేరుకుంది. రధారూఢూడై పురవీధుల్లోకి ఉభయదేవేరులతో వేంచేస్తున్న శ్రీవారిని భక్తులు దర్శించుకుని టెంకాయలు కొట్టి, కర్పూర నిరాజనాలు సమర్పించారు. పురవీధుల్లోకి వేంచేసిన శ్రీవారి రథంపై మెయిన్ బజార్ లో భవనాలపై నుంచి భక్తులు పూల వర్షం కురిపించారు. జై నరసింహ, జై జై నరసింహ అంటూ భక్తులు, యువకుల జయ జయ నాదాలు, మేళతాళాలు, కనక తప్పెట్లు, తీన్మార్, బాణాసంచా పేలుళ్లు, విచిత్ర వేషధారణల మధ్య రథోత్సవం ఉత్సాహభరితంగా సాగింది. ఉత్సవానికి మాడభూషి వేదాంతచార్యులు కైంకర్య పరులుగా వ్యవహరించారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలో జరగకుండా పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తు నిర్వహించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

## నేడు వేముల మండలానికి డి.డబ్ల్యూ.ఎం.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.ఆదిశేషారెడ్డి రాక

**● బహిరంగ సమావేశంలో పాల్గొననున్న పి.డి**

**● మండల ఎంపీడీఓ మల్లికార్జున్ రెడ్డి,ఏపీఓ ఇంచార్జ్ వై.మధుసూదన్ రెడ్డిలు**



**వేముల మార్చి 14:-** నేడు వేముల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము 2023 - 2024 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి 18 వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశము ఉదయం10:00 గంటలకు నిర్వహించనున్నట్టు మండల ఎంపీడీఓ మల్లికార్జున రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమునకు ముఖ్యఅతిథిగా స్వతంత్ర పరిశీలకులుగా కడప జిల్లా పిడి బి.ఆదిశేషారెడ్డి పాల్గొన్నట్లు మండల ఏ.పీ.ఓ ఇంచార్జ్ వై.మధుసూదన్ రెడ్డి తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ బృందం వారిచే సామాజిక తనిఖీ నిర్వహించబడుచున్నది తెలిపారు. సామాజిక తనిఖీలో కనుగొన్న విషయముల పై మరియు మండలములో ఉపాధి హామి కార్యక్రమము ఏ విధముగా నిర్వహించబడినదో చర్చించుటకు, మండల పరిషత్ కార్యాలయము నందు బహిరంగ సభను నిర్వహించినట్లు వివరించారు.సదరు ఈ బహిరంగ సభకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రైతులు, ఉపాధి కూలీలు, ఉపాధిహామి సిబ్బంది, ఉపాధిహామి అనుసంధాన శాఖల సిబ్బంది, పంచాయితి రాజ్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు అందరూ పాల్గొనవలసిందిగా ఎంపీడీఓ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

# వేంపల్లిలో ఘనంగా శ్రీ లక్ష్మి జయంతి పూజ కార్యక్రమాలు

**● అమ్మవారికి పట్టుచీర, తామరమాల వితరణ చేసిన సర్పంచ్ శ్రీనివాసులు**



**వేంపల్లి మార్చి 14:-** శ్రీ లక్ష్మీ జయంతి పురస్కరించుకుని వేంపల్లెలోని పట్టణ పరిధిలోని స్థానిక శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ లక్ష్మిదేవికి లక్ష్మీ జయంతి పూజ కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో ఉదయాన్నే పంచామృతాభిషేకం,శ్రీ సూక్త పారాయణ,అష్టదల పాద పద్మారాధనార్చన, నిదేదాన అనంతరం తామరమాలలతో అలంకరించి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారన్నారు. పౌర్ణమి సందర్భంగా వేద మంత్రోచ్చరణతో శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా వేంపల్లె మేజర్ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ ఆలయంలోని లక్ష్మిదేవి అమ్మవారికి కర్ణాటక నుంచి తెప్పించిన రూ. 16,000/-లు విలువ చేసే తామరమాలతో,రూ. 11,000/-లు విలువ చేసే పట్టుచీరతో అలంకరించారని తెలిపారు. ఆయనకు ఆలయ అర్చకులు అర్చన,ప్రత్యేక దర్శనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. అలాగే భక్తులకు కూడా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్‌ని కలిసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా

**● సబ్ రిజిస్ట్రార్‌కి చిరు సత్కారం చేసిన శ్రీ అభయ వినాయక యూత్ అసోసియేషన్**



**రేణిగుంట మార్చి 14:-** రేణిగుంట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ గా ఆనంద్ కుమార్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలోఆనంద్ కుమార్ రెడ్డి మూడు సంవత్సరాలు పాటు సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన అనుభవం కూడా ఉంది. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్యుమెంట్ రైటర్లు పుష్పగుక్షం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ ని రేణిగుంటకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. రేణిగుంటకు చెందిన శ్రీ అభయ వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ముఖ్య సలహాదారుడు జూలియన్ రాజు, అసోసియేషన్ సభ్యులు దినేష్, పవన్, ధనంజయ, గజా, కళ్యాణ్, టైలర్ శంకర్, షణ్ముగం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ కథనాయకి సంయుక్తా మీనన్



**తిరుమల మార్చి 14:-** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకి సంయుక్తా మీనన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%ొ%. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల సంయుక్తా మీనన్ మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందన్నారు. నేను కోరుకున్న దానికన్నా శ్రీ వెంకటేశ్వర స్వామి చాలా మంచి లైఫ్ ఇచ్చారని తెలిపారు. అఖండ-2 సెప్టెంబర్ లో విడుదల కానుందన్నారు. స్వయంభూ సినిమా కూడా త్వరగా విడుదల చేసేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవితో షూటింగ్ చాలా సరదాగా సాగుతోందన్నారు. సెట్ అంత చాలా సరదాగా ఉంటుంది చిరుతో మేజర్ పోర్షన్ షూటింగ్ జరగాల్సి ఉందని తెలియజేశారు.

# అట్టహాసంగా తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నిషన్స్ దినోత్సవ వేడువకలు



**తిరుపతి మార్చి 14:-**స్థానీక తిరుపతి నందు తిరుపతి మెడికల్ ల్యాబ్ టెక్నిషన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కచ్చపి కళా క్షేత్రం నందు ల్యాబ్ టెక్నిషన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీషా విచ్చేసి డాక్టర్ ఎదుగుతున్నాడంటే.. ఆ హాస్పిటల్ వెనుక ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ ప్రముఖ పాత్ర పోషిస్తుంటాడని... మేయర్ శిరీష కొనియాడారు. తాను మేయర్ గా కాకుండా ఓ డాక్టర్ గా ఈ కార్యక్రమానికి విచ్చేశానని కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న సమయంలో డాక్టర్లు,నర్సులు మరియు పారిశుధ్య కార్మికులతో పాటు ల్యాబ్ టెక్నిషన్స్ కూడా సేవలందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో బాలకృష్ణ నాయక్ , డాక్టర్ దగ్గుబాటి శ్రీహర్రావు , సినీనటులు గౌతమ్ రాజు , రాష్ట్ర అసోసియేషన్ నుంచి నవీన్ గారు శ్రీహరిబాబు తదితరుల తోపాటు తిరుపతి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వినయ్ కుమార్ ఉపాధ్యక్షులు హరిబాబు,నితిన్ కార్యదర్శి ప్రభు సభ్యులు హరి,నరేంద్ర,అశోక్, ల్యాబ్ టెక్నిషన్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అడ్మిషన్లపై చర్యలు తీసుకోండి:ఐసా డిమాండ్.



**ఉరవకొండ మార్చి 14 :-** ఉరవకొండ పట్టణం లో శుక్రవారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ( ఏఐఎస్ఎ ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ.... అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు 2024 25 విద్యా సంవత్సరం పూర్తి కాకానే 25 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ నిబంధనలు తుంగలోకు తొక్కుతూ ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్నాయి. ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రతి సంవత్సరం విన్నవించుకుంటూనా ఉన్న ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థల పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా ఏ ఏ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలి అక్రమ అడ్మిషన్లు పాల్పడుతున్నాయో ఆ ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల గుర్తింపు ను రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో భారీ ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం తీరుతామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎర్రిస్వామి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 39 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన పయ్యావుల శ్రీనివాసులు



**ఉరవకొండ మార్చి 14:-** 39 మంది బాధిత లబ్ధిదారులకు పయ్యావుల శ్రీనివాసులు సీఎం సహాయ నిధికి చెక్కులను పంపిణీ చేశారు. అట్టహాసంగా పంపిణీ జరిగింది. బాధితుల ఇండ్లకు వెళ్లి పయ్యావుల శ్రీనివాసులు చెక్కులు అందజేశారు. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి ఉరవకొండ నియోజకవర్గం లోని పలువురికి దాదాపు 31,97,182 - 00 లక్షల రూపాయల %జవీ=ఖీ% చెక్కులు పంపిణీ చేయడం జరిగినది కురుబ రమాదేవి అంచనా హల్ 701428 -00మదమంచి హనుమంత రాయుడు మోపిడి 162000 -00దేవిరెడ్డి లక్ష్మీనారాయణ ఉరవకొండ 170821 - 00భారతి ఎన్ ఎన్ పి తాండ 18000 -00కే మల్లికార్జున లత్తవరం 62816 -00మాల రామానంద ముద్దలాపురం 164273 -00నాగన్న దివ్య జల్లిపల్లి 63781 -00కృష్ణవేణి పెద్ద కౌకుంట్ల 23400 -00పార్థసారథి గౌడ్ వ్యాసాపురం 53178 - 00పూజారి మంజునాథ ఉరవకొండ 84928 - 00వెంకటేష్ నాయక్ ఎన్ ఎన్ పి తండా 32500 - 00బైరెడ్డి మారుతి కుమార్ రెడ్డి జల్లిపల్లి 91343 -00గాండ్ల చిక్కన్నయ్య వజ్రకరూరు 100902 - 00డి ఆదిలక్ష్మి పీసీ కొత్తకోట 23920 -00 లక్ష్మమ్మ వెంకటం పల్లి 96214 -00కృష్ణవేణి గడేకల్ 40000-00దాసరి మనోహర్ వజ్రకరూర్ 37205 -00నెట్టెం పుష్పావతి చిన్న ముస్తూరు 81000-00కొర్రపాటి శకుంతలమ్మ ఉదిరిపికొండ 78831 -00తిప్పన్న నింబగల్ 30640-00కే రాము జిల్లిపల్లి 192350-00మంజుల ఇప్పేరు 30028-00బోయ నవ్య పి నారాయణపురం 20393-00ఆర్ గోవిందు ఉరవకొండ 238533-00లక్ష్మీదేవి రాచర్ల 199527-00ప్రవీణ్ కుమార్ గడేకల్ 30000-00గొర్ల ఎర్రి స్వామి శివరాంపేట 49077-00బి మాదక్క కాలువ పల్లి 49258-00వెంకట బాబురావు 70713-00బూదిపాటి శిరీష 112003-00శివ శంకర్ నాయుడు కూడేరు 129206- 00 వేలూరు రాధా హంసపల్లి 77400-00బోయ అకిరా చాబాల 115580-00వి రామకృష్ణ అనుంపల్లి 334037-00 జయరామిరెడ్డి నెరమెట్ల 44813-00విశ్వనాథ్ నింబగల్ 73530-00సౌమ్య పి నారాయణపురం 70681-00మల్లికార్జున లత్తవరం 271279-00 సంధ్య 200000-00ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సత్తిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**● చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పై కూటమి, వైసిపి మధ్య ముదురుతున్న వార్**



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కాపవరం గ్రామంలో 12 ఎకరాల జడ్పీ భూమిలో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం గురించి వార్తలు రావడం దానిపైన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం పెట్టి మాట్లాడడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లమిల్లి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా నన్ను చాలా అగౌరవంగా, అమర్యాదగా ఏకవచనంతో సంబోధిస్తూ మాట్లాడిన సూర్యనారాయణ రెడ్డి గారు అను సంబోధిస్తూ మాట్లాడటం పట్ల కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెత్త నుండి సంపద కేంద్రం వివాదంపై మాట్లాడిన వారిని, వారి నాయకులను ప్రశ్నిస్తూ రెండు నెలల పై నుండి గ్రామ సర్పంచ్, తాహసిల్దార్, ఆర్డిఓ, పంచాయతీ సెక్రెటరీ పై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చినట్లు ఆరోపిస్తున్న మీరు ఇంతవరకు గాడిదలను కాచారా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023లో బలబద్రపురం నుండి వచ్చే చెత్త తెచ్చి కాపవరంలో డంప్ చేయమని ఎన్ఓసి ఇచ్చిన మాట వాస్తవం కాదా అప్పటి గ్రామ సర్పంచ్ ఎందుకు మాట్లాడాలేదు? మీరు ఎందుకు మాట్లాడలేదు అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. అనపర్తి లో చెత్తంతా కాలవ గట్లపై వేసినప్పుడు మీరెందుకు మౌనం వహించారు అంటూ మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డిని ప్రశ్నించారు. గ్రాసిమ్ ఇండస్ట్రీ (గతంలో కేపిఆర్) కు వ్యతిరేకంగా పోరాడింది తెలుగుదేశం పార్టీయే అని ఎమ్మెల్యే నల్లమిల్లి గుర్తు చేశారు. 2014-19 లో ఒక ఇటుక ముక్క కూడా అక్కడ పెట్టకుండా మేము నిరోధించగలిగామని ఎమ్మెల్యే చెప్పారు. దగ్గరుండి మరి గ్రాసిం సంస్థ నిర్మాణం మీరు పూర్తి చేశారని గౌతమ్ యూరాలజీ సెంటర్ పేరుతో ఆసుపత్రి కట్టించుకుని వాళ్లకు తొత్తులుగా మారి వారికి కావాల్సిన పనులు మీరు చేయించారని ఎమ్మెల్యే విమర్శించారు. ఆరోజు సంబంధం లేని గ్రామాల నుండి వైసీపీ నాయకులను తీసుకువచ్చి ఆ సంస్థకు అనుకూలంగా బలప్రదర్శన ఎందుకు చేయించారంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. బలభద్రపురంలో 200 మందికి పైగా క్యాన్సర్ బారిన పడటానికి కారణం ఏమిటి అంటూ ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. చెత్త నుండి విద్యుత్ కేంద్రాన్ని తీర ప్రాంతంలో పెట్టమని నేడు సలహా ఇస్తున్న మీరు నాడు గ్రాసిమ్ విషయంలో ఇదే సలహా ఇచ్చిన మీ నాయకుడి మాటలు మీరు ఎందుకు పాటించలేదంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. నాది చేతగానితనమో చేతనైన తనమో చెత్త నుండి సంపద కేంద్ర విషయంలో నేను స్పందించిన తీరే చెబుతుందని సూర్యనారాయణ రెడ్డి ప్రజలను ఇంకా మోసం చేయవద్దు అంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి హితవు పలికారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**బొమ్మనహాళ్ మార్చి14:-** మండల కేంద్రంలోని ఆర్డీటి పాఠశాలలో,శుక్రవారం ఆర్టీటి సంస్థ అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందరు కూడా కేక్ కట్ చేసి మహిళాకు పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఎటియల్,వెంకటేశులు, చంద్రశేఖర్,మాట్లాడుతూ మహిళాలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. బాలికలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. బాల్యవివాహాలు చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో,లినఓ,నాగరాజు, సిబిటి రాజు,తదితర మహిళలు పాల్గొన్నారు,

# వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవం



**యాడికి మార్చి 14 :-** యాడికి పట్టణంలో ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా కోనసాగింది . మూలవిరాట్ శ్రీ చెన్నకేశవస్వామి కి,భూదేవి ,శ్రీ దేవి అమ్మ వార్లకు అభిషేకాలు చేసి,వివిధ పూలమాలతో అలంకరించి , ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు నిల్చుకోని శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామిని దర్శించారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి కళ్యాణం అనంతరం ,ఉత్సవ మూర్తులను రథోత్సవంలో ఉంచారు. చెన్నకేశవ నామంతో భక్తులు రథాన్ని లాగినారు. ఆలయ కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు రుద్రమ నాయుడు, వేలూరు రంగయ్య, తెదేపా నాయకులు,కార్యకర్తలు , వైకాపా మండల నాయకులు బొంబాయి రమేష్ నాయుడు,కాసా చంద్రమోహన్,బాలా రమేష్ బాబు,భక్తులు పాల్గోన్నారు.

# కీర్తన గోల్డ్ అండ్ ఫైనాన్స్ షో రూమ్ ప్రారంభించిన మా రెడ్డి జోగి రెడ్డి



**పులివెందుల మార్చి 14:-** పులివెందుల పట్టణంలో శుక్రవారం ఉదయం కీర్తన గోల్డ్ అండ్ ఫైనాన్స్ షో రూమ్ను తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి ప్రారంభించారు. షో రూమ్ లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువై ప్రజలతోపాటు షోరూం అధినేతలు కూడా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వేంపల్లి పరిశీలకులు రఘునాథరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్రాడకు భారీగా తరలి వెళ్లిన జనసేన నాయకులు

**జమ్మలమడుగు మార్చి14:-** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి జమ్మలమడుగు జనసేన పార్టీ ఇంఛార్జి నల్లంశెట్టి నాగార్జున ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లంశెట్టి నాగార్జున పార్టీ జెండా ఊపి నాయకుల వాహనాలు ప్రారంభించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం మాకు ఒక గొప్ప పండుగ అన్నారు. 15 రోజుల ముందే తెలుగువారి ఉగాది నేడు పిఠాపురంలోని చిత్రాడలో చూడబోతున్నామన్నారు. జమ్మలమడుగు నుంచి 2 బస్సుల్లో బయలు దేరుతున్నామని తెలిపారు. ఇది మాకు ఒక విజయోత్సవం అన్నారు. ఈ మేరకు జమ్మలమడుగు, మైలవరం, పెద్దమోడియం, కొండాపురం, ముద్దనూరు మండలాల అధ్యక్షులు పవన్ కుమార్, కాటమ, వినయ్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నేలవిడిచి సాము చేస్తున్న పాలకులు !

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖాజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పు చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకానానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను





తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

# జన్మతఃపౌరసత్వం రద్దు వ్యవహారం

**• ఫెడరల్ కోర్టుల రద్దపై సుప్రీంకు ట్రంప్**



**వాషింగ్టన్,మార్చి14:** జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగబద్ధమా..?కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్టాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యాంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ పక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే ట్రంప్ ఆర్డర్ రాజ్యాంగ పరిధిలోకి వస్తుందా రాదా అన్నది చర్చ చేస్తున్నారు.

# రైలు హైజాక్ ఉగ్రవాదులు వెనక భారత్ హస్తం



**• పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్**

**• ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి**

**న్యూఢిల్లీ,మార్చి14:** బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘానిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసి పుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

# ఎంఎస్‌యుడిని నివారించే జన్యుథెరపీ

మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అనేది బలహీనపరిచే, వారసత్వంగా వచ్చే అరుదైన జన్యుపరమైన రుగ్మత. ఇది శరీరంలోని అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితికి దారితీస్తుంది. అందువల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతాయి. ఈ పరిస్థితిని వెంటనే గుర్తించి వైద్య చికిత్స అందించగలిగితే ఫరవాలేదు. లేకుంటే కాలేయ మార్పిడి వరకు దారి తీయడమే కాదు, ప్రాణాంతకం కూడా కావచ్చు. ఈ జన్యుపరమైన రుగ్మత నివారణకు జన్యుపరమైన చికిత్సను శాస్త్రవేత్తలు కనుగొన గలిగారు. ఈ విధమైన రుగ్మతతో జన్మించిన ఆవుదూడలలో ప్రయోగాత్మకంగా జన్యుపరమైన చికిత్స చేసి ప్రాణాంతక లక్షణాలు పునరావృతం కాకుండా కాపాడగలిగారు. పాలు, మాంసం, గుడ్లు వంటి ప్రొటీన్లు అత్యధికంగా ఉండే ఆహారాల్లో ఇవిల్యూసిన్, ఐసోలూసిన్, వాలైన్ వంటి అమినో ఆమ్లాలను విచ్ఛిన్నం చేయడానికి బిసికెడిహెచ్ కాంప్లెక్స్ ఎంజైములు అవసరం. ఈ ఎంజైములు శరీరంలో తయారయ్యేలా బిసికెడి హెచ్ఎ, బిసికెడిహెచ్‌బి లేదా డిబిటి అనే మూడు జన్యువులు సంకేతాలు అందిస్తుంటాయి. అలాంటి ఈ మూడు జన్యువుల్లో ఉత్పరివర్తనాలు సంభవిస్తే ఎంజైముల కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతుంటాయి. ఈ విధమైన రుగ్మత వారసత్వంగా సంక్రమించే అవకాశం ఉంటుంది. ఈ రుగ్మతనే మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అని అంటారు. ఇప్పుడు శాస్త్రవేత్తలు కనుగొన్న జన్యుపరమైన చికిత్స రెండు రకాల క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ రోగులకు మున్ముందు ఆదుకునే అవసరం కలుగుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యాధికి పరిమితమైన చికిత్స అవకాశాలు ఉంటున్నాయి. బ్రాంచ్డ్ చైన్ ఆల్ఫాకీటో యాసిడ్ డీహైడ్రోజినేస్ కాంప్లెక్స్ ప్రొటీన్ సబ్‌యూనిట్‌లను క్రోడీకరించే మూడు జన్యువుల్లోని ఉత్పరివర్తనాల నుంచి క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ పుడుతుంది. ఈ వ్యాధి లక్షణాలున్న వారికి తక్కువ ప్రొటీన్లు కలిగిన ఆహారం ఇస్తుంటారు. చివరికి నాడీ సంబంధిత రుగ్మతలు, మెదడు దెబ్బతినే ప్రాణాంతకమైన పరిస్థితులు ఏర్పడతాయి. రెండు రకాల క్లాసిక్ ఎంఎస్‌యుడి వ్యాధికి కొత్త జన్యు చికిత్స ప్రత్యామ్నాయం అవుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూనివర్శిటీ ఆఫ్ మాసాచుసెట్స్ చాన్ మెడికల్ స్కూల్‌కు చెందిన డాక్టర్ జియామింగ్ వాంగ్ బృందం ఈ కొత్త జన్యుపరమైన చికిత్సపై ప్రయోగాలు చేశారు. అడినో అసోసియేటెడ్ వైరస్ వెక్టర్స్‌ను ఉపయోగించి బిసికెడిహెచ్ఎ, బిసికెడిహెచ్‌బి అనే క్రియాత్మకమైన జన్యుకాపీలు రూపొందించగలిగారు. జన్యు చికిత్స ప్రకారం ఎలుకలోని ప్రాణాంతక కణాలను తొలగించి మేలు చేకూర్చే కణాలను చేర్చగలిగారు. బిసికెడిహెచ్ఎ, లేదా బిసికెడిహెచ్‌బి అనే నిర్దిష్ట జన్యువు లోపంతో జన్మించిన ఎలుకలో ప్రత్యామ్నాయ జన్యువును చేర్చి ఎలుకకు ప్రాణగండం తప్పించగలిగారు. ఒక వ్యవసాయ క్షేత్రంలో క్లాసిక్ ఎమ్ఎస్‌యుడితో కొన్ని కొత్త ఆవుదూడలు చనిపోతుండడాన్ని గమనించగలిగారు.

# సంపదలోనూ వరుణ్ 'చక్రవర్తి'నే!



ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మే 18 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ 2025లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఆ తర్వాత మే 20న క్వాలిఫయర్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. మే 21న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. మే 23న క్వాలిఫయర్ 2వ మ్యాచ్ జరుగుతుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై అందరిచూపు ఉంటుంది. తన స్పిన్ మాయాజాలంతో భారత్ కు అద్భుత విజయాలు అందించిన వరుణ్ చక్రవర్తి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరఫున ఆడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో దుమ్మురేపడానికి సిద్ధమవుతున్నాడు. అయితే, వరుణ్ చక్రవర్తి పేరుకే కాదు సంపాదనలోనూ చక్రవర్తినే. ఒక ఆర్కిటెక్ట్ నుంచి భారత క్రికెట్ ఆటగాడిగా మారిన అతని ప్రయాణం అసాధారణమైనది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2018లో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (టీఎన్‌పీఎల్) చోటు దక్కించుకుని అదరగొట్టడంతో 2019లో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.8.40 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో చేరిన తర్వాతే స్పిన్నర్‌గా నిలదొక్కుకున్నాడు. కోల్‌కతా జట్టులో నిలకడగా రాణిస్తుండటంతో గత ఐపీఎల్ వేలంలో రూ.12 కోట్లకు ఆ జట్టు అతడిని రిటైన్ చేసుకుంది. గత రెండు సీజన్లుగా 20 వికెట్లకు పైగా తీసిన అతను కేకేఆర్ బౌలింగ్ విభాగంలో కీలకంగా మారాడు. వరుణ్ చక్రవర్తి 2021లో శ్రీలంకతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 18 టీ20 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లకు పైగా ఎకానమీ రేటుతో 33 వికెట్లు తీశాడు. అతనికి ఇంకా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లేనప్పటికీ, అతను ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు రూ.1 లక్ష సంపాదిస్తున్నాడు. అలాగే, వరుణ్ చక్రవర్తి లోగో, ఆసిక్స్, విజనరీ 11, కోలెక్సియన్ వంటి బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. ఒక బ్రాండ్ ఒప్పందానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుంటున్నాడు. వరుణ్ చక్రవర్తి గ్యారేజీలో విలువైన కార్లు కూడా ఉన్నాయి. చక్కటి డిజైన్, అధునాతన సాంకేతికతకు పేరుగాంచిన ఆడి క్యూ3, బీఎండబ్ల్యూ ఎక్స్1 కార్లు ఉన్నాయి. క్రిక్ ట్రాకర్ ప్రకారం వరుణ్ చక్రవర్తి అంచనా నికర విలువ రూ.40 కోట్లుగా ఉంది. అతనికి ఆదాయం ఐపీఎల్ ఒప్పందాలు, మ్యాచ్ ఫీజులు, బ్రాండ్ కాంట్రాక్టులు, పెట్టుబడుల ద్వారా వస్తుంది.

# మ్యూజిక్ డైరెక్టర్‌తో స్మృతి మంధాన ప్రేమాయణం!



స్మృతి మంధాన ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెటర్లలో ఒకరు. ఆమె బ్యాటింగ్ స్టైల్, అద్భుతమైన ఫుట్‌వర్క్, ఆత్మవిశ్వాసంతో కూడిన ఆటతీరు ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి. కానీ క్రికెట్ మాత్రమే కాదు, ఆమె వ్యక్తిగత జీవితం కూడా అభిమానుల్లో ఎప్పుడూ చర్చనీయాంశంగా మారుతూ ఉంటుంది. ముఖ్యంగా, ప్రముఖ సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌తో ఆమె ప్రేమాయణం తరచుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. స్మృతి మంధాన ప్రస్తుతం ఆర్సీబీ మహిళల జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది. 2024లో ఆమె నాయకత్వంలో ఆర్సీబీ టైటిల్ గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే, 2025 ఎడిషన్‌లో జట్టు కొన్ని అడ్డంకులను ఎదుర్కొంది. ప్లేఆఫ్ రేసులో వెనుకబడినా, మంధాన చివరి మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. ఈ నేపథ్యంలో, యూట్యూబ్ చానల్‌లో ప్రసారమయ్యే "ఆర్సీబీ పాడ్‌కాస్ట్"లో స్మృతి మంధాన స్పెషల్ గెస్ట్‌గా హాజరైంది. ఈ కార్యక్రమాన్ని ఫన్నీ ఇంటర్వ్యూలతో ఆకర్షణీయంగా మార్చే వ్యక్తి మిస్టర్ నాగ్స్ (డానిష్ సైత్). ఈసారి కూడా తన వ్యంగ్యప్రశ్నలతో మంధానను కొంత ఇబ్బందికి గురిచేశారు.ఇంటర్వ్యూలో మిస్టర్ నాగ్స్, "మీ జీవితంలో ప్లస్ పాయింట్ ఏది?" అని ఆమెను అడిగారు. మొదట, మంధాన అనుమానంగా చూసింది. అయితే వెంటనే, ఆయన పలాష్ ముచ్చల్ గురించి సూచిస్తున్నట్లు స్పష్టమైంది. దీంతో, స్మృతి ఒక్కసారిగా నవ్వేసింది, తర్వాత కొద్దిసేపు సిగ్గుపడిపోయింది. ఈ క్షణం %=జదీ% అభిమానులకు ఎంతో సరదాగా అనిపించింది. సోషల్ మీడియాలో ఈ క్లిప్ విపరీతంగా వైరల్ అవుతూ, అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. స్మృతి మంధాన-పలాష్ ముచ్చల్ ప్రేమలో ఉన్నారని గత కొన్నేళ్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇద్దరూ 2018 నుంచి డేటింగ్‌లో ఉన్నట్లు సమాచారం. పలాష్ ముచ్చల్, బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు. అతని పాటలు యువతలో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాయి. అయితే, స్మృతి, పలాష్ ఇద్దరూ తమ వ్యక్తిగత జీవితాన్ని ఎక్కువగా పబ్లిక్‌గా ప్రదర్శించరు. కానీ అప్పుడప్పుడు వారిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తూ ఉంటాయి. ఆమె మ్యాచ్‌ల్లో బిజీగా ఉండగా, పలాష్ తన మ్యూజిక్ ప్రాజెక్ట్స్‌తో దూసుకుపోతున్నాడు. అయినప్పటికీ, ఇద్దరూ ఒకరికొకరు పూర్తిగా సపోర్ట్ చేస్తుంటారు. ముచ్చల్ తరచుగా మంధాన మ్యాచ్‌లను అంచనా వేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతుంటాడు. ఇదే ప్రేమికుల మధ్య అర్థం చేసుకోవడం ఎలా ఉండాలి అనే దానికి ఒక గొప్ప ఉదాహరణ అని చెప్పవచ్చు.

# ఢిల్లీ కొత్త కెప్టెన్‌గా అక్షర్ పటేల్

## ● అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం



ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. శుక్రవారం సారథిని ప్రకటించింది. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపింది. ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుండగా, ఢిల్లీ తొలి మ్యాచ్ విశాఖపట్నంలో ఈనెల 24న లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీలో మూడు రోజులపాటు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి, ఆ తర్వాత వైజాగ్ వెళతారు. తాజా ప్రకటనతో ఐపీఎల్ లోని అన్ని జట్ల కెప్టెన్సీ ప్రకటన పూర్తి అయింది.

# సాక్షి పంత్ పెళ్లిలో నవ్వులే పువ్వులు

భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ సోదరి సాక్షి పంత్ పెళ్లి ఇటీవల ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడకుకు ప్రస్తుత, మాజీ క్రికెటర్లు హాజరయ్యారు. అందరిలోకెల్లా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన ఫ్యామిలీతో అటెండ్ అయ్యాడు. పెళ్లికి ముందు నిర్వహించిన సంగీత్ కార్యక్రమంలో కూడా ధోనీ సందడి చేశాడు. పెళ్లి సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో ధోనీ, సాక్షి, పంత్ మధ్య ఆకర్షణీయ సంభాషణ జరిగింది. అక్కడున్న వాళ్లు ఏదో ప్రశ్న అడుగా.. తమ రిలేషన్ షిప్ లో ధోనీనే లక్కీ అని సాక్షి మురిపెంగా చెప్పింది. దీంతో అక్కడున్న వారంతా హుషారయ్యారు. మధ్యలోకి ఎంటరైన పంత్.. ఆడవాళ్లందరూ ఇలాగే అనుకుంటారని కౌంటర్ వేయడంతో అక్కడంతా నవ్వులు పువ్వులు పూశాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లేకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. ఈ పెళ్లికి భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా హాజరయ్యాడు. ధోనీతో కలిసి తను ఫొటోలు దిగాడు. తాజాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. నిజానికి 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ భారత్ సాధించడంలో వీరిద్దరూ కీలకపాత్ర పోషించారు. టీమంతా కలిసి కప్పు సాధిస్తే, ధోనీనే మొత్తం క్రెడిట్ కొట్టేస్తున్నాడంటూ గతంలో పలు సందర్భాల్లో పరోక్షంగా ధోనీపై గంభీర్ విమర్శలు చేశాడు. ఆ తర్వాత వీరెప్పుడు వేదికను పంచుకోలేదు. వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు లేవని ప్రచారంలో ఉంది. సోషల్ మీడియాలో వీరిద్దరి ఫాలోవర్లు అప్పుడప్పుడు ఫ్యాన్స్ వార్ కూడా చేస్తుంటారు. ఈ వేడుకకు మాజీ క్రికెటర్ సురేశ్ రైనా కూడా హాజరయ్యాడు. పెళ్లికి ముందు పంత్ తో కలిసి రైనా చేసిన డ్యాన్స్ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాను ఒక ఊపాయి. తమలోని డ్యాన్సింగ్ టాలెంట్ ని వీరిద్దరూ ప్రదర్శించారని అభిమానులు మురిసిపోయారు.

# ఫైనల్లోకి ముంబై ఇండియన్స్

## ● గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం



డబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. అన్నిరంగాల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ముంబై.. గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం సాధించింది. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 213 పరుగులు చేసింది. ఓపెనర్ హీలీ మథ్యూస్ (50 బంతుల్లో 77, 10 ఫోర్లు, 3 సిక్సర్లు), వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ (41 బంతుల్లో 77, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్ధ సెంచరీలతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 133 పరుగులు జోడించడంతో ముంబై భారీ స్కోరు సాధించింది. బౌలర్లలో డానియెల్ గిబ్సన్ కు రెండు వికెట్లు దక్కాయి. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన గుజరాత్.. ఛేజింగ్ లో చేతులెత్తేసింది. 19.2 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటై, ఓడిపోయింది. ఓపెనర్ గిబ్సన్ (34) బ్యాటింగ్ లోనూ రాణించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో హీలీ మథ్యూస్ 3, అమెలియా కెర్ రెండు వికెట్లతో సత్తా చాటారు. ఈ విజయంతో ముంబై ఫైనల్ కి అర్హత సాధించింది. శనివారం (మార్చి 15న) ఇదే వేదికపై జరిగే తుదిపోరులో రెండుసార్లు ఫైనలిస్టు ఢిల్లీ క్యాపిటల్స్ ను ఢీకొననుంది. ముంబై విజయం సాధించింది అంటే బ్యాటర్ల ప్రతిభతోపాటు ఆరంభంలోనే మంచి పార్ట్నర్ షిప్ లను నమోదు చేయడంలోనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. స్టార్టింగ్ లోనే యస్తిక భాటియా (15) ఔటైనా, బ్రంట్ తో కలిసి హీలీ తన జోరును కొనసాగించింది. వీరిద్దరూ ఎడాపెడా బౌండరీలు బాదడంతో రాకెట్ వేగంతో స్కోరు దూసుకుపోయింది. ముఖ్యంగా హీలీ కంటే బ్రంట్ చాలా వేగంగా ఆడింది. ప్రతి ఒక్క బౌలర్ పై ఆధిపత్యం ప్రదర్శిస్తూ జట్టుకు భారీ స్కోరు అందించారు. ఈ క్రమంలో 36 బంతుల్లో ఫిఫ్టీ చేసుకున్న హీలీ ఔటైంది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (12 బంతుల్లో 36, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) 300 స్ట్రైక్ రేట్ తో పరుగులు సాధించింది. దీంతో జట్టు భారీ స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో కశ్వీ గౌతంకి ఒక వికెట్ దక్కింది. భారీ టార్గెట్ ఛేదనలో గుజరాత్ సరైన వాడిని చూపించలేకపోయింది. ఒత్తిడికి తలొగ్గి, తేలికగా వికెట్లు సమర్పించుకుని పరాజయం పాలైంది. ఆరంభంలోనే బేత్ మూనీ (6) వికెట్ కోల్పోయిన గుజరాత్.. ఆ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. హర్లీన్ డియోల్ (8), కెప్టెన్ యాష్లీ గార్డెనర్ (8) చేతులెత్తేశారు. అంతకుముందు గిబ్సన్ కాస్త పోరాట పటిమ ప్రదర్శించింది. మధ్యలో ఫోబ్ లిచ్ ఫిల్డ్ (31), భారతి ఫుల్మలి (30) జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. అయితే ముంబై బౌలర్లు విజృంభించడంతో నాలుగు బంతులు మిగిలిఉండగానే గుజరాత్ ఇన్నింగ్స్ కు తెరపడింది. మిగతా బౌలర్లలో షబ్నిం ఇస్మాయిల్, బ్రంట్ కు తలో వికెట్ దక్కింది.

శనివారం,
15 మార్చి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# 100 పర్సంట్ స్ట్రైక్‌రేట్ సాధించిన హీరోనాని

నాని ఏపీ 2024 ఎలక్షన్స్ తర్వాత హండ్రెడ్ పర్సంట్ స్ట్రైక్ రేట్ అనే పదం బాగా వినిపించింది. పవన్ కళ్యాణ్ పార్టీ పోటీ చేసిన 21 స్థానాలలో గెలుపొందడంతో ఈ పదం ఎక్కువగా వినిపించింది. నిజంగా ఇది ఒక అద్భుతం. అయితే ఇలాంటి స్ట్రైక్ రేట్ దర్శకుల విషయానికి వస్తే రాజమౌళి, అనీల్ రావిపూడి సాధించారు. ఇక నిర్మాతగా హీరో నాని ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం. హీరోగా మంచి ఇమేజ్ ఉన్న నాని వాల్ పోస్టర్ బ్యానర్ స్థాపించి నాని నిర్మాతగా మారాడు. తన అభిరుచికి తగిన కథల్ని ఎంచుకొని కొత్త టాలెంట్‌ని ప్రోత్సహిస్తున్నారు. 'అ' లాంటి కథని తెరపైకి తీసుకొచ్చి తనలో ఎంత దమ్ముందో నిరూపించాడు. ప్రశాంత్ వర్మ అనే దర్శకుడిని అ సినిమాతో పరిచయం చేసి ఇండస్ట్రీకి ఓ మంచి దర్శకుడిని కూడా అందించాడు. ఇక నాని నిర్మాణంలో వచ్చిన హిట్ 1, హిట్ 2 సినిమాలు కమర్షియల్ గా మంచి విజయాల్ని అందించాయి. శైలేష్ కొలను అనే దర్శకుడు ఈ సినిమాలతో తనలోని సత్తా చూపించాడు. ఇక త్వరలో హిట్ 3 చేయబోతున్నాడు. దానికి ముందు కోర్ట్ అనే సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు నాని .పరిమిత వనరులతో తీసిన ఈ సినిమా ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తుంది. సినిమాపై ఎంత నమ్మకం ఉంటే రెండు రోజుల ముందే నాని ప్రీమియర్స్ వేస్తాడు. కోర్ట్ నచ్చకపోతే హిట్ 3 కూడా చూడకండి అని ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు నాని. ఎంత ధైర్యం ఉంటే ఇలాంటి స్టేట్‌మెంట్ ఇస్తారు.అయితే కోర్టు హిట్ అయింది కాబట్టి సరిపోయింది కాని లేదంటే నానిని సోషల్ మీడియాలో గట్టిగా ట్రోల్ చేసేవారు. ఆ ప్రభావం 'హిట్ 3' పై కూడా ఉండేది. ఏది ఏమైన వరుసగా నాలుగు విజయాలతో నిర్మాతగా 100 స్ట్రయిక్ రేట్ సాధించాడు నాని. ఈ సినిమాలన్నీ ఒక ఎత్తు. రాబోతున్న హిట్ 3 మరో ఎత్తు అని చెప్పాలి. ఇక చిరంజీవి శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న సినిమాకు కూడా నాని సమర్పకుడు కాగా,ఈ సినిమాతో మరో హిట్ నాని తన ఖాతాలో వేసుకుంటాడని అంటున్నారు.





# మలయాళ ముద్దుగుమ్మకు ఓ వింత ప్రశ్న

**• చెత్త ప్రశ్నలు ఎందుకని సమాధానమిచ్చిన మాళవిక**

ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మీ శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ధి కుమార్, మురళీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# వింతవ్యాధితో బాధపడుతున్న స్నేహ

ఒకప్పుడు టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ స్నేహ. 2000 నుంచి 2020 వరకు హీరోయన్ గా చాలా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో ఆకట్టుకునేది. ఎక్కడ కూడా అశ్లీలతకి చోటు లేకుండా సినిమాలలో తన పాత్రలు ఎంచుకునేది. అయితే సినిమాలలో కొనసాగుతున్న సమయంలోనే స్నేహ 2012 మే 11న ప్రసన్న అనే నటుడిని వివాహం చేసుకుంది. తమిళ సినిమా షూటింగ్‌లో కలుసుకున్న వీరు, ఆ సినిమా షూటింగ్ అయిపోయే వరకు ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం స్నేహ వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉంది. ఇక పెళ్లి తర్వాత సినిమాలు కాస్త తగ్గించిన స్నేహ సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తుంది. రామ్ చరణ్ వినయవిధేయ రామ సినినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ అనంతరం పలు హిట్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ పోషించింది. గత ఏడాది వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో 'గోట్' సినిమాలో విజయ్ దళపతి భార్యగా నటించి మెప్పించింది. టాలీవుడ్ లో సావిత్రి, సౌందర్య తరువాత అంత పద్ధతిగల హీరోయిన్ గా స్నేహాకు మంచి పేరు ఉంది. కమర్షియల్ సినిమాలు ఇండస్ట్రీని ఏలుతున్న సమయంలో స్నేహ చీర కట్టుతోనే ఎక్కువగా కనిపించింది. తాజాగా స్నేహకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో స్నేహ తన భర్తతో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో తనకి ఓసీడీ ఉందని తెలిపింది. దానికి వెంటనే రియాక్ట్ అయిన స్నేహ భర్త ప్రసన్న.. అవును ఇల్లు అది బాలేదు ఇది బాలేదు అంటూ 3 సార్లు మార్చింది. ఇక ఆమె మార్చకుండా ఉన్నది నన్ను ఒక్కడినే అంటూ సెటైర్ వేశాడు.అప్పుడు స్నేహ స్పం దిస్తూ.. అవును నాకు ఇల్లు ఎప్పుడు శుభ్రంగా ఉండాలి. కిచెన్ క్లీన్ లేకపోతే అస్సలు ఊరుకోను. ఈ ఓసీడీ సమస్య అరుదైనదే అయిన అంతగా భయపడాల్సిన పని లేదు అంటూ స్నేహ అప్పట్లో చెప్పుకు రాగా, ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.



# చిరంజీవికి మరో అరుదైన గౌరవం

మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. యూకే ప్రభుత్వం ఆయనకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకుపైగా సినీ రంగానికి ఆయన చేస్తున్న విశేష సేవలకుగాను జీవిత సాఫల్య పురస్కారం అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న ఈ అరుదైన గౌరవాన్ని యూకే పార్లమెంటులో చిరంజీవి అందుకోనున్నారు.



# అప్పుడు నేను తప్పు చేశాను.. ఇప్పుడు మానేశా.. : సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమద్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు.



దాంతో పోలీసులు కూడా సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ కు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చెయ్యొద్దు అంటూ అవేర్నె చేస్తున్నారు కొందరు. అలానే సుప్రీత కూడా బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయకండి అంటూ ఓ వీడియో చేసింది. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. నేను కూడా గతంలో చేశాను ఇప్పుడు మానేశాను అని తెలిపింది. ఎవ్వరూ బెట్టింగ్ యాప్స్ ను నమ్మకండి. ఈజీ మనీకి అలవాటుపడకండి. బెట్టింగ్ యాప్స్ ను డిలీట్ చేయండి అంటూ వీడియో చేసింది. అలాగే ఆమె తల్లి సురేఖ వాణి కూడా ఓ వీడియో చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656